జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి



సంపుటి 15 సంచిక 111 విశాఖపట్నం | బుధవారం 28 డిసెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00


### పెన్షన్లు తీసేస్తున్నారంటూ...

# తప్పుడు ప్రచారం

## లబ్ధిదారులకు క్లారిటీ ఇచ్చిన సీఎం జగన్..



అమరావతి: పెన్షన్లు తీసేస్తున్నారంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాష్ట్రంలో ఏ ఒక్కరి పెన్షన్‌ను తీసేయడం లేదని స్పష్టం చేశారు. కేవలం రీవెరిఫికేషన్ మాత్రమే జరుగుతోందని, అర్హుల్లో ఎవరికీ అన్యాయం జరగబోదని తేల్చి చెప్పారు. పెన్షన్లపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆడిట్ జరగాలి.. ఇందులో భాగంగా ఆడిట్ జరుగుతుంటే పెన్షన్లు తీసేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నోటీసులు ఇచ్చి రీవెరిఫికేషన్ మాత్రమే చేస్తారు.. అర్హులందరికీ పెన్షన్లు అందాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం అని వివరణ ఇచ్చారు. మంచి పనులను చెడుగా చూపించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ విషపు రాతను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. తప్పుడు ప్రచారాన్ని కలెక్టర్లు తిప్పికొట్టాలని సూచించారు సీఎం జగన్. గత ప్రభుత్వంలో పెన్షన్ బిల్లు కేవలం రూ.400 కోట్లు మాత్రమే. ఇప్పుడు నెలనెలా పెన్షన్ బిల్లు రూ.1770 కోట్లు చేరిందన్నారు. గత ప్రభుత్వంలో 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు ఇచ్చేవారని.. అదే మన ప్రభుత్వంలో 62 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ రూ.వెయ్యి మాత్రమే ఇచ్చేవారని.. తాము మాత్రం పెన్షన్ రూ.2750కి పెంచుతూ ఉన్నామని వివరించారు. తమది రైతులు, పేదల కష్టాలు తెలిసిన ప్రభుత్వమని.. ఏ ఒక్క లబ్ధిదారుడు నష్టపోకూడదన్నదే తమ లక్ష్యమని సీఎం జగన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2,79,065 మందికి పెన్షన్లు అందుతున్నాయన్నారు. మొత్తం రూ.590.91 కోట్లను సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఖాతాల్లో జమ చేస్తున్నారు.

# తిరుమలకు సీజేఐ చంద్రచూడ్



అమరావతి : భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ ధనంజయ వై చంద్రచూడ్ మంగళవారం తిరుపతి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9.45 గంటకు ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 1.35 గంటలకు తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. రోడ్డు మార్గాన తిరుమల చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. బుధవారం తిరుమల వేంకటేశ్వరస్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకుంటారు. రాత్రి అక్కడే బస చేసి, గురువారం సాయంత్రం 5.40 తిరుపతి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి విజయవాడకు వెళ్లనున్నారు.

## హస్తినకు సీఎం జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీకి బయల్దేరారు. రేపు ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం జగన్ భేటీ కానున్నారు. కాగా ఇప్పటికే పలుసార్లు ప్రధానితో భేటీ అయిన జగన్ ఈసారి భేటీపై ప్రాధాన్యత చోటు చేసుకుంది. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలతో పాటు ఇతర రాజకీయ అంశాలపై చర్చ జరగనున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలుపుతున్నాయి. ఇక విభజన హామీలు, అలాగే రాష్ట్రానికి సంబంధించి కీలక అంశాలను ప్రస్తావించే అవకాశముంది. ఇక రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాల దృష్ట్యా సీఎం జగన్ ఢిల్లీ పర్యటన అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులతో సీఎం జగన్ భేటీ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## బీజేపీ-టీడీపీ స్నేహంపై టీజీ వెంకటేష్ కీలక వ్యాఖ్యలు



అమరావతి: బీజేపీ-టీడీపీ స్నేహంపై ఏపీ బీజేపీ నేత టీజీ వెంకటేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీకి టీడీపీ శాశ్వత శత్రువు కాదన్నారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరన్నారు. అది టీడీపీకి కూడా వర్తిస్తుందన్నారు. పరిస్థితుల్ని బట్టి పరిణామాలు ఉంటాయన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేనతో కలిసి వెళ్తామన్నారు.

## బాంబే హైకోర్టులో కొచ్చర్ దంపతులకు చుక్కెదురు

ముంబై: వీడియోకాన్ రుణ వ్యవహారంలో ఐసీఐసీఐ బ్యాంక్ మాజీ సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్‌కు బాంబే హైకోర్టులో చుక్కెదురైంది. సీబీఐ అరెస్టును సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. జనవరి 2వ తేదీన సాధారణ విచారణ కోసం కోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఈ కేసులో ఐసీఐసీఐ బ్యాంకు మాజీ ఎండీ, సీఈవో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్, వీడియోకాన్ ఛైర్మన్ వేణుగోపాల్ ధూత్ నిందితులుగా ఉన్నారు. చందా కొచ్చర్ సీఈవోగా ఉన్నప్పుడు ఐసీఐసీఐ బ్యాంకు నుంచి వీడియోకాన్ కంపెనీ రూ.3,200 కోట్లకుపైగా లోన్ తీసుకుంది. ఈ లోన్ మంజూరు సమయంలో చందా కొచ్చర్, ఆమె భర్త దీపక్ కొచ్చర్ అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. దాంతో వీరిద్దరినీ ఈనెల 23న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరికి ప్రత్యేక కోర్టు మూడు రోజుల రిమాండ్ విధించింది. అదనపు గడువు కోరుతూ సీబీఐ అప్పీల్ చేసింది. దీంతో కొచ్చర్ దంపతులకు 28 వరకు రిమాండ్ పొడిగించింది. అయితే, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సీబీఐ అరెస్ట్ అక్రమమని పేర్కొంటూ.. చందా కొచ్చర్ దంపతులు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై అత్యవసర విచారణ జరపాలని కోరారు. అందుకు కోర్టు నిరాకరించింది.

## మంత్రి రజినికి హైకోర్టు నోటీసులు..



అమరావతి: ఏపీ మంత్రి విడదల రజినీకి రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. గ్రానైట్ తవ్వకాలకు ఎన్ఎస్ఓ జారీ అంశంపై మంత్రి రజినీకి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇదే వ్యవహారంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి మామ ప్రతాపరెడ్డికి కూడా ఉన్నత న్యాయస్థానం నోటీసులిచ్చింది. ఎన్టీఆర్ జిల్లా మడకపాడిలో 90 ఎకరాలు అసైన్ భూమిలో తవ్వకాలకు అనుమతించడంలో మంత్రి రజిని హస్తం ఉందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో విచారణ జరిపిన ఏపీ హైకోర్టు వివరణ ఇవ్వాలంటూ విడదల రజినీతో పాటు స్థానిక తహసిల్దార్ కు నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను మూడు వారాల పాటు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

# అలల నుంచి విద్యుత్ ఉత్పత్తిచేసే చాన్స్..



అమరావతి, : సముద్ర అలల నుండి విద్యుత్ పుట్టించవచ్చా.. సముద్ర కెరటాలతో వెలుగులు నింపవచ్చా.. ఆటుపోట్ల నుండి శక్తిని ఉత్పత్తి చేయవచ్చా.. అనే ఆలోచనలతో శాస్త్రవేత్తలు జరుపుతున్న ప్రయోగాలు విజయవంతమై ఆచరణలోకి వస్తున్నాయి. ప్రపంచానికి భవిష్యత్‌లో కరెంటు కష్టాలు ఉండవనే ఆశలు కల్పిస్తున్నాయి. సముద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో సవాళ్లు, గ్రిడ్ కనెక్టివిటీ లేకపోవడంతో ఖర్చులు బాగా పెరుగుతున్నాయి. మార్కెట్లలో గ్రిడ్లు చిన్నవిగా, అస్థిరంగానూ ఉంటాయి. అయినప్పటికీ సాంకేతికపరంగా ఆర్థికపరంగా కష్టం, ఖర్చుతో కూడుకున్న ఓషన్ థర్మల్ ఎనర్జీ, వేవ్, టైడల్ పవర్ జనరేషన్ వంటి సముద్ర పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులు ప్రస్తుతం 31 దేశాల్లో విస్తరిస్తున్నాయి. మెరైన్ టెక్నాలజీల నుండి విద్యుత్ ఉత్పత్తి రెండేళ్లక్రితంతో పోలిస్తే 33 శాతం పెరిగింది. మన రాష్ట్రంలోనూ అలల నుండి విద్యుత్ ఉత్పత్తి చేయాలనే ఆలోచనపై అధ్యయనం జరిగిందంటే ఈ సాంకేతికత ఎంతగా విశ్వవ్యాప్తమయ్యిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఐరోపాలో ఈ ప్రయత్నాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సముద్ర శక్తి సామర్థ్యంలో 98 శాతం వాటా దక్షిణ కొరియా, ఫ్రాన్స్, కెనడా దేశాలదే. పెట్రోలియం ఆధారిత ఇంధనాలపై అతిగా ఆధారపడటాన్ని తగ్గించాల్సిన అవసరం ఉండటంతో అనేక దేశాలు సముద్రం, ఉష్ణ, హైడ్రోజన్, ఆఫ్ షోర్ విండ్, సోలార్ వంటి టెక్నాలజీల్లో పెట్టుబడులు పెడుతున్నాయి.

**రెట్టింపుకంటే ఎక్కు విద్యుత్..**

ఆగ్నేయాసియాలో అలల నుండి విద్యుత్ ఉత్పత్తికి గల అవకాశాలను నిపుణులు పరిశీలించారు. అక్కడి తీర ప్రాంతాలకు టైడల్ శక్తిని ఉత్పత్తిచేసే సామర్థ్యం ఉందని గుర్తించారు. భారత్, పసిఫిక్ మహాసముద్రంలోని మారిటైమ్ ఆగ్నేయాసియా అని పిలిచే ద్వీపాలు, సముద్ర సరిహద్దు రాష్ట్రాలు ఉన్నాయి. పునరుత్పాదక శక్తి సాంకేతికతలను అక్కడ నివశిస్తున్న 660 మిలియన్లకుపైగా ప్రజలకు ఎలా ఉపయోగించవచ్చనే దానిపై శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. వాటిలో భాగంగా ఓషన్ థర్మల్ ఎనర్జీ, లవణ సాంకేతికతలు, వేవ్, టైడల్ పవర్ జనరేషన్ వంటి సముద్ర పునరుత్పాదక శక్తిపై దృష్టి సారించారు.

ఇంటర్నేషనల్ రెన్యూవబుల్ ఏజెన్సీ (ఐరెనా) చెబుతున్న దాని ప్రకారం సముద్రాలకు పునరుత్పాదక శక్తి సామర్థ్యం చాలా ఎక్కువ. సముద్ర విద్యుత్ చిన్న ద్వీపం, అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన విద్యుత్ అందించగలదని, సముద్ర నీటి డీశాలినేషన్ ద్వారా తాగు నీటి సరఫరాను పెంచుతుందని 'ఇన్నోవేషన్ ఔట్ లుక్ ఎనర్జీ టెక్నాలజీస్' నివేదిక నిర్ధారించింది. దీనివల్ల అదనంగా ఉద్యోగాల కల్పన పెరుగుతోంది. స్థానికుల జీవనోపాధి మెరుగుపడుతుంది. సామాజిక, ఆర్థిక ప్రయోజనం లభిస్తుంది. ఆ నివేదిక వెల్లడించింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలు సవాళ్లను అధిగమించి సముద్ర శక్తిని ఒడిసిపట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి.

**మన రాష్ట్రంలో అధ్యయనం..**

రాష్ట్రంలోనూ సముద్ర అలల నుండి విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు పడ్డాయి. విశాఖ–కాకినాడ మధ్య తీరంలో 100 కేవీ అలల విద్యుత్ సంస్థను ఏర్పాటు చేయాలని భావించారు. నూతన, పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (నెడ్‌కాప్) ఆధ్వర్యంలో అలల విద్యుత్‌పై ఓ అధ్యయనానికి శ్రీకారం జరిగింది.


పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలకు మద్దతిస్తే సభ్యులుగా చేరండి

బీసీ సీఎం కి మద్దతిస్తే సభ్యులుగా చేరండి

కుల రహిత సమాజానికి మద్దతిస్తే సభ్యులుగా చేరండి

జనాభా ప్రాతిపదిక మీద రిజర్వేషన్స్ కి మద్దతిస్తే సభ్యులుగా చేరండి

మహిళలకు 50% రిజర్వేషన్స్ కి మద్దతిస్తే సభ్యులుగా చేరండి

ఐదు లక్షల జనాభా ఉన్న ప్రతి కులం ఎమ్మెల్యేగా లేక ఎమ్మెల్సీగా చేయటానికి మద్దతిస్తే సభ్యులుగా చేరండి

వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి సమర్థిస్తూ బహుజన రాజ్యాధికార ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరుతున్నాం

https://ambedkarrajaneethi.com/

http://puleambedkarrajyadhikarasamithi.com/

గూగుల్ షీట్ ద్వారా మెంబర్షిప్ అయ్యేందుకు ఈ క్రింది లింకుని క్లిక్ చేయగలరు

https://docs.google.com/spreadsheets/d/1ds4mrsWIl57IAw4P2paceHjlY9cC3phZ1aLDLovQ1Yc/edit?usp=sharing

బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి ఒక్కరికి ఆహ్వానం

శివ భాగ్యరావు బహుజన్, IRS-vrs నేషనల్ కన్వీనర్ (PARS)

గూడూరు సీతామహాలక్ష్మి బహుజన్ AP Incharge ,CWC member,PARS

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## రాష్ట్ర యుఐసి జెఎసి మహిళ విభాగం సదస్సులో పాల్గొన్న కోట్ల సునీత ముదిరాజ్



సికింద్రాబాద్ ప్రజాపాలన ప్రతినిధి: వై.యం.సీ జరిగిన జెఎసి రాష్ట్ర మహిళా సభలో పాల్గొన్న కోట్ల సునీత దేవి ముదిరాజ్ నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు. క్రైస్తవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బెజవాడ రవి కుమార్ వనమాల రమేశ్ నేత ముషిరాబాద్ టైగర్ రాణక్క సఫీయాబేగం శారోను మామిడాల మాగి జోసెఫ్ బోనగిరి రమేశ్ గుప్తా బోనగిరి సంధ్యా రాణీ డానియల్ రాజు సమూయేలు పాల్గొనగా ముఖ్య ప్రసంగీకులు రాజమండ్రి నుంచి వచ్చిన సిస్టర్ క్రాంతి కళ ప్రసంగించారు.

## రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా పేద ప్రజల పెన్షన్‌లను తొలగించడంపై మండిపడ్డ డాక్టర్ పిల్లా శ్రీధర్



పిఠాపురంప్రజాపాలన ప్రతినిధి: నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ నిరుపేదల పెన్షన్ లను రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తొలగించడంపై నిరసన తెలియజేస్తూ పిఠాపురం మండల ప్రజాపరిషత్ అధికారి వారికి రిప్రజెంటేషన్ ఇచ్చిన డాక్టర్ పిల్లా శ్రీధర్ అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ నిరుపేదలకు పెన్షన్ తొలగించడం అనేది చాలా బాధాకరమైన విషయమని ఎంతోమంది వృద్ధులు వితంతువులు వికలాంగులు అనేకమంది నిరుపేదలు ఈ పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి వాళ్ళ పొట్ట మీద కొట్టడం చాలా పాపమని డాక్టర్ పిల్లా శ్రీధర్ అన్నారు 300 యూనిట్లు దాటితేనో మరియు ఇల్లు ఉంటేనో లేదా కారు ఉందనో రక రకాల షాకులు చెప్పి పెన్షన్ ను తొలగిస్తున్న దుస్థితిలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది మాట తప్పం మడం తిప్పం అన్న ఈ ప్రభుత్వం జనాన్ని మోసం చేయడంలో మాత్రం ముందుందని ఈ మోసపూరిత ప్రభుత్వం వల్ల నిరుపేదలు చాలా నష్టపోతు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డ డాక్టర్ పిల్లా శ్రీధర్ అదేవిధంగా ముందుగా వితంతు పెన్షన్ తీసేసారు భర్త చనిపోయి ఏ ఏ ఆధారం లేనటువంటి వితంతువులకు ఆసరాగా ఉండే పెన్షన్స్ ను తొలగించడం బాధాకరమైన విషయం ఎందుకంటే మనం అలాంటి వాళ్ళని మనం ఆదుకోకపోగా వాళ్ళ పొట్ట కొట్టడం కూడా చాలా బాధాకరం అనిఇప్పుడు పిఠాపురం మండలం మొత్తం మీద రెండు వేల పెన్షన్లు తొలగించడంపై పిఠాపురం జనసేన పార్టీ తరఫునుంచి ఎం.డిఓ గారికి రిప్రజెంట్ ఇవ్వడం జరిగింది పెన్షన్స్ తొలగించడం వెంటనే నిలిపివేయాలని అర్హులందరికీ కొత్త పెన్షన్ ఇవ్వాలని లేనియెడల జనసేన పార్టీ తరఫునుంచి అనేక ఉద్యమాలు కూడా చేయడం జరుగుతుందని , డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియా ముఖంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా దుడ్డు రాంబాబు, కరిపిరెడ్డి వెంకటేష్, కంద అరవింద్, బెజవాడ శ్రీను, కూరదా సత్తిబాబు, పలివెల్ల నాని, పెనుపోతుల వీరబాబు, మోటూరి మహేష్, మాసా పెద్దపత్రయ్య, బొంతు నాగు, సైతన చిట్టిబాబు, బొండాడ జయరాజు, కట్టు శ్రీను, మాసా నాగేశ్వరరావు, వాకపల్లి శేషారావు, కటారి చంటి, మసా చిన్నపుత్రయ్య, మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.

## జనవరి 1తేది నుండి 30 వరకూ ఇరుముడి ఉత్సవాలు : జిల్లా ఆధ్యాత్మిక అధ్యక్షులు గంగాధర్



చిత్తూరు జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: నగరి నియోజకవర్గం నగరి మున్సిపాలిటి నగరి పట్టణం మేల్మరువుతూర్ ఆదిపరాశక్తి ఆలయం నందు శక్తి మాల ధరించి ఇరుముడి ఉత్సావాలు జరుగుతాయన్ని చిత్తూరు జిల్లా మేల్మరువుతూర్ ఆద్యాత్మిక అధ్యక్షులు గంగాదరం గారు స్థానిక ఓంశక్తి ఆలయ లో జరిగిన నిర్వహక కమిటీ సమావేశంలో తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి మొదటి లో ప్రారంభమై జనవరి మాసం అంతయు మేల్మరువుతూర్ లో జరుగు విశేష ఉత్సా వాలు లో ఓం శక్తి భక్తులందరూ పాల్గొందురు . కోరిన కోరికలు తీర్చే ఆదిపరాశక్తి అమ్మవారి దర్శించుకునుటకు నగరి నియోజకవర్గం నుండి సుమారు 25,000మంది భక్తులు తమ మెక్కులు తీర్చుటకు వివద వాహనాలు బస్సు, కారు , రైలు మార్గం వెళ్లి మేల్మరువుతూర్ నకు వెళ్లి దర్శిస్తారు. వీరి అందరికీ తగుమైన వసతి ఉచిత భోజన ఏర్పాట్లు ను మేల్మరువుతూర్ ఆదిపరాశక్తి సిద్దుల పీఠం వారు ఆలయమునకు విచ్చేసే భక్తులు అందరికీ అన్ని రకముల సౌకర్యాలు చేయుటకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారునగరి నియోజకవర్గం నగరి ఓంశక్తి ఆలయం నుండి వేయ్యి మందికి పైగా శక్తి మాల దరించి ఇరుముడితో అమ్మవారి దర్శనం చేసుకుంటారు.పరిసర ప్రాంత ఓంశక్తి భక్తులు ఇతర వివరములకు ,సలహాలకు నగిరి ఆలయ కమిటీ వారిని సంప్రదించాలని కమిటీ సభ్యులకు. భక్తులకు. తెలిపారు యాత్రకు వెళ్ళేవారు ఏ గ్రామం మరియు పట్టణం నుండి బయలుదేరుతారో అదే ప్రదేశానికి వచ్చిచేరాలి తప్ప , వివిధ టూర్ (పర్యాటక ప్రదేశం)లు వెళ్ళరాదని, మాస్కులు తప్పనిసరిగా వాడాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక కార్యదర్శి జ్యోతినాయుడు , జిల్లా కార్యసభ్యులు రామన్ , ఆనందన్ , రవి, ఆదిశివం , నియోజకవర్గ సభ్యులు జి. వాసుదేవన్ , మహెంద్రన్ , యస్. సెందిల్ కుమార్ ,

## రక్త దాతలూ, మీ గురించి ఎంత చెప్పినా తక్కువే: జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా.పి .జగన్మోహన్ రావు



శ్రీకాకుళం :ప్రజాపాలన ప్రతినిధి: విజయనగరం జిల్లా కు చెందిన అగురు కురవమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నెలిమర్ల మిమ్స్ వైద్యశాలలో చేరగా ఓ పోజిటివ్ రక్తం అవసరం పడటంతో కుటుంబ సభ్యులు ఉర్లం ట్వింకిల్ ని సంప్రదించగా రాజాం లో నివాసం ఉంటున్న జద్దు వెంకట రమణ తో పాటు, లుగలాపు ప్రసాద రావు రాత్రికి రాత్రే నెలిమర్ల చేరుకొని స్వచ్ఛందంగా రక్త దానం చేసారు. శ్రీకాకుళం జిల్లా గుణపల్లి గ్రామానికి చెందిన కోనేరు రాజేష్ తో పాటు, పలాసకు చెందిన తరుణ్ లు తమ ఎస్డిపిని (సింగిల్ డోనర్ ప్లేట్లెట్స్) హైదరాబాద్ బంజారాహిల్స్ రెయిన్బో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రెండు నెలల బాబుకు అత్యవసర పరిస్థితిలో అందించారు. అనంతరం బాబు తల్లితండ్రులు మాట్లాడుతూ ఆ నలుగురు సేవా సంఘ సభ్యులు రాజుని సంప్రదించామని, అడిగిన వెంటనే మాకు సహాయం చేసిన తరుణ్, రాజేష్ లకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డా. జగన్ మోహన్ రావు మాట్లాడుతూ, రెగ్యులర్ గా రక్తదానం చేయడం వల్ల కాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువని, హెమోక్రామటోసిస్ సమస్యలు తగ్గుతాయని, రక్తదానం చేసిన తర్వాత 48 గంటల్లో బోన్ మారో సహాయం తో బాడీ సిస్టం వర్క్ అవుతుందని, కొత్త బ్లడ్ సెల్స్ ప్రొడ్యూస్ అవుతాయన్నారు. రక్త దాతాలూ, మీ కోసం ఎంత చెప్పినా తక్కువేనన్నారు. రెడ్ క్రాస్ మెంబెర్ బి.చిన్మయ రావు, ప్రకాష్ లు మాట్లాడుతూ, యువత రక్తదానంకై ముందుకు వస్తుండటం శుభపరిణామమన్నారు. అనంతరం డా. పి. జగన్ మోహన్ రావు తో పాటు, రెడ్ క్రాస్ జీవితకాల మెంబర్ చిన్మయ రావు, ప్రకాష్ లు, ఆ నలుగురు సేవ సంఘ స్థాపకులు పాపారావు, సాన ఈశ్వర్, సుప్రజ, రవీంద్ర భారతి ప్రధానోపాధ్యాయులు ఎన్ గంగారాం లు రక్త దాతలైన కోనేరు రాజేష్, తరుణ్, జడ్డు వెంకట రమణ, లుగలాపు ప్రసాద రావు లను, అలాగే అడిగిన వెంటనే స్పందించిన, రాజు, ఉర్లం ట్వింకిల్ లను అభినందించారు.

## ఇంటింటా సంక్షేమ కాంతులు.. ఊరూరా సౌభాగ్యం సంబరాలు



బుచ్చిరెడ్డి పాలెం ప్రజాపాలన ప్రతినిధి: నగరంలోని 03 వార్డు,04 వార్డుల్లో శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.బుచ్చి నగరంలో ఈ కార్యక్రమం మొదటి సారి కావడంతో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఇంటింటా సంక్షేమ కాంతులతో ప్రజలు పూల వర్షం కురిపిస్తూ ఆహ్వానం పలుకుతూ జన నేతకు జేజేలు పలికారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తో పాటు చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి, కౌన్సిల్ సభ్యులు, అధికారులు ఆయన వెంట ఉన్నారు. టీడిపి నుంచి 50 మంది వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం స్థానిక కౌన్సిలర్ డాక్టర్ అందే ప్రత్యూష ఇంటివద్ద తేనీటి విందులో పాల్గొన్నారు.అక్కడ స్థానికుల సమస్యలపై డ్రైనేజీ కాలువల నిర్మాణం, నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ స్థలం వంటి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామన్నారు.అనంతరం విలేఖరుల సమావేశం నిర్వహించి జగనన్న సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రజలను నేరుగా ప్రజాప్రతినిధులు కలిసి వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు దోహదపడుతుంది అని అన్నారు.ఎక్కడ లెని విధంగా కుల మత రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అమలు చేసి వాటికి కాను చాక్లెట్స్ ఎనభై వేల కోట్ల రూపాయలలు ఖర్చు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అని అన్నారు.అంతేకాక పేదవాడికి సొంతింటి కళ నెరవేరే దిశగా కోవూరు నియోజకవర్గం లో రెండువేల నూటతొంబై ఐదు పక్కా గృహాలు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు.లబ్దిదారులు శాశ్వత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉండాలని ముక్తకంఠంతో నినదిస్తున్నారని అన్నారు.అంధ్రరాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన నాయకులకు అధికారులకు వైకాపా నాయకులు మోర్ల మురళి బోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు సచివాలయ సిబ్బంది వలింటర్లు, అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు

## టిఫిన్ సెంటర్లకు షాక్ ఇచ్చిన అధికారులు రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్లాస్టిక్ పూర్తిస్థాయిలో నివారించాలని దృఢసంకల్పంతో ఉన్న అధికారులు



రైల్వే కోడూరు ప్రజాపాలన ప్రతినిధి: : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు లోని అన్ని హొటల్స్ లో ప్లాస్టిక్కు వినియోగిస్తున్న అన్నిహొటల్స్ పై మెరుపు దాడిచేసి లక్షరూపాయల వరకు అపరాదరుసుం విధించిన కోడూరు పంచాయతీ అధికారులు, ప్రజల యొక్క ఆరోగ్యసంరక్షణ విషయంలో తగ్గేదేలే అంటున్న పంచాయతీ అధికారులు. ప్రజల బాగోగులకు మొట్టమొదటి పునాది అంటున్న విశ్లేషకులు. వివరాలను పరిశీలిస్తే అన్నమయ్యజిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గం స్థానిక మండల కేంద్రంలో నడుపుతున్న దాదాపు అన్ని హొటల్స్ కూడా ప్లాస్టిక్కు వినియోగిస్తున్నవే, అయితే ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా భావించిన కోడూరు మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి ఎండ్ టీం రంగంలోకిదిగి ప్లాస్టిక్కు వినియోగిస్తున్న హొటళ్ళ యాజమాన్యాలపై మెరుపు దాడిచేసి దాదాపు లక్ష రూపాయల వరకు అపరాధ రుసుం విధించారు . అంతేకాక ఇంక ఎప్పుడైనా ఎవరైనా ప్లాస్టిక్కు వాడితే 50 వేలనుంచి లక్ష రూపాయల వరకు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కోడూరులో దాదాపు అన్ని హొటల్స్ లో వేడివేడి సాంబార్, టీ తినుబండారాలు వంటివి ప్లాస్టిక్ కవర్లలో పార్సల్ ఇవ్వడంతోపాటు హొటళ్లకు వచ్చిన కస్టమర్ల దేవుళ్ళకూడా వేడివేడి ఇడ్లీ, దోశ, పూరి, ఉప్మా, వడ, పొంగల్ వంటివి ప్లేట్లలోప్లాస్టిక్ కవర్లువేసి వడ్డించడం వంటి దృశ్యాలను చూసిన మనమీడియా బృందం ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇదివరకే న్యూస్ పెట్టడం జరిగింది. ఆ న్యూసుకు స్పందించిన కోడూరు పంచాయతీ అధికారులు ప్లాస్టిక్కు వినియోగిస్తున్న 9 హొటల్స్ యజమాన్యాలపై మీడియా సమక్షంలో మెరుపు దాడులుచేసి వెయ్యి రూపాయల నుంచి 25 వేల రూపాయల వరకు అపరాధ రుసుము విధిస్తూ అన్ని హొటల్స్ కలిపి లక్ష రూపాయల వరకు పెనాల్టీలు వేయడం జరిగింది. ఇక ఎవరైనా ప్లాస్టిక్కు వినియోగిస్తే సహించేది లేదని అధికారులు ప్రజల కోసం పనిచేస్తే ఇలాగే ఉంటుందని, హొటల్ యాజమాన్యాలకు ఆదాయాన్నిచ్చే కస్టమర్ దేవుళ్ళ ఆరోగ్యమే మహాభాగ్యంగా అన్నిహొటల్స్ నడపాలని, లేనిపక్షంలో మూసివేయాలని మీడియా సమక్షంలో హొటల్ యాజమాన్యానికి పంచాయతీ అధికారులు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం మోపినందుకు, కస్టమర్ల ఆరోగ్యంకన్నా తమ ఆదాయమేమిన్న అన్నట్లుగా మీడియా సమక్షంలోనే అధికారులపై హొటల్స్ యాజమాన్యం వారు తిరగబడడం, అలాతిరగబడి ఫైన్ వేసుకోండి కోర్టులో కట్టుకుంటాం అంటూ బెదిరింపులకు దిగడం మరో ముఖ్యవిశేషం. అంతేకాదు కొన్ని హొటల్స్ లో అయితే పేదల కోసం సబ్సిడీతో ప్రభుత్వం వారు అందిస్తున్న గ్యాస్ సిలిండర్లను వాడటం మరో ముఖ్యవిశేషం. అందరూ ఇకనైనా ప్లాస్టిక్కు వదిలేసి ఆరోగ్యంగా ఉంటారో లేక ప్లాస్టిక్ ను వినియోగించి లక్ష రూపాయల వరకు పెనాల్టీలను నెత్తిన వేసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి ప్రజలకు వివరించిన మాజీఎమ్మెల్యే జలీల్ ఖాన్,. ఎమ్ ఎస్ బేగ్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాష్ట్రంలో నెలకొన్న అరాచక పాలన,నిత్యం జరుగుతున్న దాడులు దుర్మార్గాలను ప్రజలు గమనించాలని కోరుతూ ఇంటి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు రాష్ట్ర టిడిపి రూపకల్పన చేసిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54 వ తెలుగుదేశం పార్టీ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ శాసన సభ్యులు జలీల్ ఖాన్, మైనార్టీ నాయకులు ఎమ్ ఎస్ బేగ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సారిపల్లి వెంకట రాధాకృష్ణ పాల్గొన్నారు.క్లస్టర్ ఇంఛార్జి ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యదర్శి పల్లంటి గంగాధర్ఆధ్వర్యంలో,డివిజన్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ సలీమ్నాయకత్వంలోచేపట్టిన ఈ కార్యక్రమంలో ఆబోతుల వారి వీధి 1,2 లైన్లు, గాంధీ బొమ్మ , కట్టా వారి వీధి ప్రాంతాలలో యూనిట్ ఇంఛార్జిలు గొల్లా మౌనిక, సయ్యద్ హుస్సేన్ భాషా , మైనార్టీ నాయకులు షేక్ తాజుద్దీన్ ఇంటింటికీ ప్రజల వద్దకు వెళ్ళి ఈ ప్రభుత్వ ఏర్పాటు తరువాత వారు ఎదుర్కొంటున్నసమస్యలు ,స్థానికంగా నిలిచిన అభివృద్ధి పనులను సేకరించి నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి అందించారు.ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ పార్టీ కమిటీ సభ్యులు, టీమ్ టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## 44వ డివిజన్లో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి వెలంపల్లి



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి 44వ డివిజన్ లో 153వ రోజు మంగళవారం నాడు గడప గడపకు మన ప్రభ్యుత్వం కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించి గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్న కుమారి,దుర్గారావు డివిజన్ నాయకులు కార్యకర్తలు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,వివిధ కార్పొరేషన్లచేర్మెన్లు, డైరెక్టర్లు,పార్టీ నాయకులూ, కార్యకర్తలు సచివాలయ. మరియు నగరపాలక సంస్థ మరియు రెవిన్యు అధికారులు తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలనే ఆలోచనతో ట్యాబుల పంపిణీ: నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి



బుచ్చిరెడ్డి పాలెం ప్రజాపాలన ప్రతినిధి: నగరంలోని డిఎల్ఎన్ఆర్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు డిజిటల్ ట్యాబ్ లను అందించడం జరుగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఇస్తున్న ట్యాబులు విద్యార్థులకు ఓ వరం అని పేర్కొన్నారు.పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలనే ఆలోచనతో ట్యాబుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.పోటిలోకంలో విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మదిలో కలిగిన ఆలోచన అంతర్జాతీయ స్థాయిలో పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అని అన్నారు. ట్యాబ్ విలువ దాదాపు రూ.16500లు కు పైగా ఉంటుందని అంతేకాక దాదాపు రూ.15500లు విలువగల బై జూ'స్ కంటెంట్ తో కలిపి ప్రతి ఎనిమిదవ తరగతి విద్యార్థికి రూ. 32 వేలు లబ్ధి చేకూర్చడం జరుగుతోందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2025 విద్యాసంవత్సరంలో సిబిఎస్ ఈ విధానంలో ఇంగ్లీష్ మీడియం లో పదవ తరగతి పరీక్ష రాసేలా పిల్లలను సన్నద్ధం చేస్తుందన్నారు.తరగతి గదులలోనే చెప్పే పాఠాలను ఇంటికి వెళ్ళాక కూడా పిల్లలు మరింత క్షుణ్ణంగా నేర్చుకునేందుకు వీలుగా బైజూస్ యాప్ ఇన్ బిల్ట్ చేయడం జరిగింది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కౌన్సిల్ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగితే చర్యలు తప్పవు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.:బహిరంగ ప్రదేశాలలో మద్యం త్రాగితే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై రఘునాథరావు హెచ్చరించారు. దీనిలో భాగంగా సోమవారం రాత్రి బహిరంగ ప్రదేశాల్లో మద్యం త్రాగుతున్న వారిపై జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో, గుర్రప్పాలెం రోడ్డులో పోలవరం కాలువ గట్టు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న పదిమంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. మద్యం త్రాగుతూ పట్టుపడ్డ పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని రేపు ఉదయం కోర్టులో హాజరు పరచడం జరుగుతుందన్నారు.

## యస్.సి.యస్.టి.సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించడం తగదు: టి.డి.పి.నాయకులు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: - గుంటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమం లోగుంటూరు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ ఎస్సీ సబ్ ప్లాంట్ నిధులు దారి మళ్లింపు మాల మాదిగల రెల్లి కార్పొరేషన్ నిధులు కేటాయించాలి దళిత అభివృద్ధి సంక్షేమం కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 27 పథకాలు ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది వాటిని మరలా పునద్దరించాలి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యనమాల ప్రకాష్ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ దాసరి రమణ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు సుశీలరావు రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గుడిమెట్ల దయరత్నం జిల్లా కార్యదర్శి బత్తుల భాస్కర్ గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సాలిమిట్టి మార్పు జిల్లా అధికారి సాల్మన్ రాజు జిల్లా కార్యదర్శి సుబ్బారావు జిల్లా కార్యదర్శి గిరి గుంటూరు వెస్ట్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్మనపు యాకోబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గిలో ఘనంగా సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దుర్గిప్రజాపాలన ప్రతి నిధి..: సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సం దర్భంగా దుర్గి బస్టాండ్ సెంటర్ లో సిపిఐ సీని యర్ నాయకులు చిట్టి ప్రోలు ఆంజనేయులు జెండాను ఎగుర వేశారు. ఈసంద ర్భంగా సిపిఐ మాచర్ల ఏరియా కార్య దర్శి మేకపోతు శ్రీ నివా సరెడ్డి పాల్గొని మాట్లాడారు. చారిత్రాత్మక చరి త్ర కలిగిన సిపిఐ పార్టీ విశిష్టతను గురించి వివరించారు. సమసమాజ స్థాపనకు సిపిఐ పా ర్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని ఆ యన కోరారు. ఈకార్య క్రమంలోమండల కార్య దర్శి కాల్వ శివయ్య స హాయకార్యదర్శి చిట్టి ప్రోలు అమరేశ్వరరా వు మాచర్ల పట్టణ కా ర్యదర్శి మిద్దెపోగు బా బు రావు పల్నాడు జి ల్లా ప్రజానాట్యమండలి ఉపాధ్యక్షులు బత్తుల ఏడుకొండలు రైతు సం ఘ సహాయ కార్యదర్శి వేమిరెడ్డి లచ్చిరెడ్డి, సి పిఐ నాయకులు మా రుగుండ్ల వెంకటేశ్వర్లు యం.అమ్మొరయ్య ,కొణతం దావీదు,కాసుల లక్ష్మీ నారాయణ,మం దా సునీల్ కుమార్. పాదర్తి పుల్లయ్య ,బ త్తుల బూదయ్య ,పో లేపల్లి గరిటయ్య ,పా రెళ్ళ శ్రీ నివాసరెడ్డి. పాల్గొన్నా రు.

## విభిన్న ప్రతిభావంతుల పింఛన్లు తొలగించడం దారుణం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: ఈ రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగుల) పింఛన్లు, వృద్ధుల పింఛన్లు, వితంతువుల పింఛన్లు దాదాపు లక్ష తొలగించడం జరిగింది. సర్వే అంటూ వచ్చి తప్పుడు రాతలు రాసుకుని తప్పుడు రిపోర్టులతో పింఛన్లు తొలగించి బడుగు జీవులను ఇబ్బందులకు గురి చేయటం ఎంతవరకు సమంజసం అని 300 యూనిట్ల కరెంటు బిల్లు వచ్చిందని ఎక్కువగా భూమి ఉందని నాలుగు చక్రాల వాహనం కలిగి ఉన్నారని ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని ఇలా తప్పుల లెక్కలతో అనేకమంది పింఛన్లు తొలగించడం దారుణమని అప్పన్న దొర అన్నారు. అనేకమంది పింఛన్లు తొలగించడంతో పింఛన్లపై ఆధారపడి ఉన్నవారు బతకలేని పరిస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడతామని వాపోతున్నారని ఈ రాష్ట్రంలో పింఛన్లు తొలగించిన నోటీసులు చూసే అనేక మంది గుండెలు ఆగిపోయి చనిపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో వికలాంగులకు 3000 ఇచ్చిన పింఛన్ డబ్బులు తప్ప మళ్లీ ఒక్క రూపాయి కూడా ఈ జగన్ రెడ్డి పెంచలేదని ఉన్న పింఛన్లు తొలగించడం చాలా హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు అడబాల సింగరయ్య పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవన మెట్టికలకు లక్ష రూపాయలు విరాళం



చౌడేపల్లి : జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు అంబేద్కర్ భవన మెట్టికలకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు అతనికి చౌడేపల్లి మండలం ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ రాష్ట్ర కార్యదర్శి అంబేద్కర్ పవను వ్యవస్థాపకులు బ్యాంక్ రెడ్డి మాట్లాడుతూ చౌడేపల్లి మండలం అంబేద్కర్ భవననిర్మాణానికి పుంగనూరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దాయన శ్రీ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గౌరవనీయులు పెద్దిరెడ్డి అన్న సహకారంతో భవన నిర్మాణం జరిగినది మొట్టమొదటిగా గాజులు బాల సిద్ధప్ప ఐఏఎస్ మునివెంకటప్ప ఇద్దరు కలిసి 20 సెంట్లు స్థలాన్ని కొని విరాళంగా ఇచ్చారు గౌరవనీయులు చిత్తూర్ ఎంపీ ఆది కేశవ నాయుడు నిధులు 75 లక్షలు అదేవిధంగా మండల నిధులు తో ఎక్స్ ఎంపీపీ దొనపల్లి వెంకటరెడ్డి ఐదు లక్షలు ఎక్స్ ఎంపీపీ శ్రీమతి రుక్మిణమ్మ పది లక్షలు ఎక్స్ ఎంపీపీ కే అంజిబాబు పదు లక్షజిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ నిధులు 300000 గౌరవనీయులు శ్రీ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రివర్యులు రెండు లక్షల అరవై వేలు విజయవాడని ప్రింటర్స్ సుధాకర్ మూర్తి లక్ష రూపాయలు లడ్డిగాము శ్రీధర్ రెడ్డి గారు లక్ష రూపాయలు తోభవన నిర్మాణం జరిగినది దళిత ఐక్యవేదిక తరపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక బస్టాండ్ శేకర్ బాలసముద్రం కృష్ణ సేట్టిపేట శంకరప్ప కుల వివక్షత పోరాట కమిటీ మండల అధ్యక్షులు వాసు సమత సైనికులు కురాపతి శినాపెద్దన్న పొదలపల్లి రమణ హాస్పిటల్ రమణ ప్రత్యేక ఆహ్వానితులు చౌడేపల్లి మండల్ గడ్డంవారిపల్లి ఎంపీటీసీ తోటి తోటి శ్రీరాములు మాట్లాడుతూ ఈసారి మండల నిధులతో అంబేద్కర్ సిసి రోడ్డు కాంపౌండ్ వాళ్ళు పెద్దాయన సహాయం తో మా వంతు సహకారం అందిస్తామని తెలిపారు

## శ్రీకాళహస్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో వలసల జోరు

ప్రజా పాలన ప్రతినిధి శ్రీకాళహస్తి తిరుపతి జిల్లా:రేణిగుంట పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు



40 కుటుంబాలు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి సమక్షంలో వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో రేణిగుంట పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ నాగరాజు, సంతానం,శేఖర్, కరుణానిధి,ఆనంద్,భాస్కరయ్య నిర్మల,మోహన్, నటరాజ్, రాధాకృష్ణ, వెంకటరమణ, అశోక్, మురళి, వేదవల్లి,వల్లీఅమ్మ, హేమచంద్ర,పద్మావతి,మురుగేషన్, మునిరాజా, ఆర్ముగం,చెల్లయ్య రవి,కన్నయ్య,రవి,దొరబాబు, కుమార్,రాజా,శ్రీధర్,పాంచాలి, చంద్ర,శైలేష్,జ్యోతి,గోపి తదితరులు చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలాగే శ్రీకాళహస్తి గౌరవ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు పేద ప్రజలకు చేస్తున్న సేవా ఆలాగే శ్రీకాళహస్తిని అభివృద్ధి పదంలో నడపడం కోసం అనునిత్యం శ్రమిస్తున్న మధుసూదన్ రెడ్డి గారికి మేమందరం తోడుగా ఉండడం కోసం నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల ఎంపీపీ అత్తూరు హరిప్రసాద్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, వార్డ్ మెంబర్ రసూల్, ఖాదర్,దయాకర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,నాగ సుబ్రహ్మణ్యం రెడ్డి,శ్రీధర్ రెడ్డి మరియు నియోజకవర్గ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతుల భవితకు మార్గం, నిరుపేద విద్యార్థిని చదువుకు ఎమ్మెల్యే రూ.లక్ష సాయం



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ప్రజా పాలన ప్రతినిధి: మహిళలందరూ చదువుకోవాలని అప్పుడే వారి కుటుంబము సమాజం కూడా ప్రగతి పథంలో నడుస్తుందని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు అన్నారు. అందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం,19వ వార్డులో వాడ(అరుంధతివాడాలో) నివసిస్తున్న జాహ్నవి రేణి గుంటలోని జపన్య నర్సింగ్ కాలేజ్ ల లో చదువుతున్నారు, కళాశాల ఫీజు కట్టడానికి వారి ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గారిని ఆశ్రయించారు. ఆమె సమస్య విన్న ఎమ్మెల్యే గారు తన కాలేజీ ఫీజు ?1లక్ష రూపాయలను వెంటనే అందజేసి ఇంకేమన్నా సహాయం కావాలన్నా నేరుగా తనకు తెలియజేయవలసిందిగా తెలిపారు. అలాగే తను బాగా చదువుకొని తన కుటుంబ సభ్యులను బాగా చూసుకోవాలని తెలిపారు.

## జన హృదయ నేత -జగనన్న విద్యా కానుక ట్యాబులు పంపిణీ చేసిన సర్పంచ్ అడబాల రామాంజనేయులు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక ట్యాబ్లను స్కూల్లో చదువుతున్న పిల్లలకు సర్పంచ్ అడబాల రామాంజనేయులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది . రామాంజనేయులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల్లో ఈ పథకం ఎంతో విలువైనదని జన హృదయ నేత జగన్ మోహన్ రెడ్డి గారు విద్య వైద్యం మీద ఎక్కువ గా శ్రద్ధ తీసుకుంటున్నారని ఈ ట్యాబుల పంపిణీ ద్వారా పిల్లల్లో ఎక్కువ ఆసక్తి పెరుగుతుందని నాడు నేడు కింద ఈ స్కూళ్లను ఇంగ్లీష్ మీడియం కింద చేయడం జరిగిందని ఈ ట్యాబుల ద్వారా జ్ఞాపకశక్తి చదవడానికి వీలుగా ఉంటుందని ఈ కార్యక్రమంలో పాలు బాగస్తులైనందుకు నేను చాలా ఆనందదాయకమని ఆయన తెలియ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సెక్రెటరీ పి. నాగమణి, సచివాలయం సిబ్బంది, స్కూల్ చైర్మన్ అడబాల సత్యనారాయణ, సత్తి సోమరాజు, చాట్ల బాలాజీ, కంద స్వామి, పోతు రెడ్డి గంగ,ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర, వార్డ్ మెంబర్లు వైసీపీ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గిలో ఘనంగా వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి



దుర్గి ప్రజాపాలన ప్రతి నిధి. :దుర్గిలోని కాపు సామా జి క వర్గం ఆధ్వర్యంలో పేదల పాటి పెన్నిధి గా పేర్గాంచిన వంగవీటి మోహన రంగా 34వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రీ వేణు గోపా ల్ స్వామి ఆలయ స మీపంలో ఉన్న శ్రీ వంగ వీటి మోహనరంగావి గ్ర హానికి కాపు నాయకు లు పూల మాలలు వే సి నివాళులు అర్పిం చారు. ఈకార్యక్రమం లో యగటీల బుచ్చి బాబు,కటకం గోపాల్. వెలిదండి శ్రీ నివాస రా వు.శెట్టి పల్లి కోటేశ్వర రావు పగడాల తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వైరస్‌తో బాధపడుతున్న ఆవులు



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్26): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలంలో పలుగ్రామాలలో గల ఆవులు కొత్త వైరస్ తో బాధపడుతున్నాయి. ప్రస్తుతం శీతాకాలం సందర్భంగా గత కొద్ది రోజులుగా కొత్త వైరస్ తో బాధపడుతున్నాయి. ఆవుల శరీరం మొత్తం బొప్పరలు వచ్చి ఆకలి లేకుండా నీరసించిపోతున్నాయి. మేత మేయకుండా, నీరు తాగకుండా అలానే ఉంటున్నాయి. సంబంధిత పశువైద్యాధికారులు కు చూపిన ఇది కొత్త రకం వైరస్ అని పేర్కొన్నారు. ఇది తమకు అంతుచిక్కటం లేదని స్పష్టం చేసినట్లు రైతులు తెలిపారు. పశు వైద్యాధికారులు ఈ వైరస్ కు సంబంధించిన మందులు తమ వద్ద లేవని, బయట మెడికల్ షాపుల వద్దకు వెళ్ళి తీసుకోమని అంటున్నారని రైతులు పేర్కొన్నారు. మెడికల్ షాపుల వద్దకు వెళ్ళి తీసుకొచ్చి మందులు వాడిన ఈ వైరస్ తగ్గటం లేదని రైతులు తెలిపారు. వేలకు వేలు రూపాయలు వెచ్చించి మందులు తెచ్చి వాడిన ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రొంపిచర్లలో గల రాజుల బజారులో ఒక ఆవుకు కొత్త వైరస్ సోకింది. కొద్ది రోజుల క్రితం మండలంలో అచ్చయ్యపాలెం గ్రామంలో ఈ విధమైన వైరస్ సోకి ఒక ఆవు మృతి చెందింది. పశుసంవర్ధక శాఖ అధికారులు పట్టించుకోకపోతే ఆవులకే కాక గేదెలకు ఈ వైరస్ సోకి ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పశు సంవర్ధక శాఖ అధికారులు స్పందించి ఈ వైరస్ సోకిన ఆవులను గుర్తించి పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోని పశువులను కాపాడాలని రైతులు కోరుతున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 28, డిసెంబరు 2022

# రాజ్యాంగ ఫలాలు దరిచేరని గుత్తికోయలు

పోరాడి సాధించుకున్న స్వతంత్రం ఆదివాసులకు అందని ద్రాక్షలాగ మారింది. పాలకుల నిర్లక్ష్యం వల్ల రాజ్యాంగ ఫలాలు వారికి దక్కడం లేదు. గుత్తి కోయగా పిలవబడే ఆదిమ జాతుల ప్రజలు ఆంధ్ర – తెలంగాణ – ఒరిస్సా – ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని అడవితో కలసి బతుకున్నారు. సరిహద్దుల గొడవలు వారికి తెలియదు. సాధారణ భూభాగం, రిజర్వు ఫారెస్ట్ వంటి తేడాలు వారికి తెలియవు. వారికి కావలసిందల్లా జీవించడం. భారతీయ పౌరులు భారత భూభాగంలో ఎక్కడైనా జీవించే హక్కును వారికి ఆర్టికల్ 21 కల్పించింది. అయితే దేశంలో ఆదివాసుల పట్ల అనేక రకాల వివక్ష కొనసాగుతున్నది. గుత్తి కోయలను కలవడం అంత సులభం కాదు. లంకకు వెళ్లి సీతమ్మను కనిపెట్టినంత కష్టాలు పడాలి. రిజర్వు ఫారెస్టులో రోడ్లూ రవాణా లేని చోట్లకు కాలి నడకన వాగులూ సెలయేళ్లూ దాటుకుంటూ, అడవి మృగాల కంటపడకుండా నడిచి పోవాలి. మనకు మనం వెళితే వారు మనల్ని నమ్మరు. గుత్తి కోయల బంధువులతో, వారి భాష తెలిసిన వారితోనే వెళ్ళాలి. ఎందుకంటే అనేకమంది వారిని మోసం చేసిన, కష్టపెట్టిన అనుభవాలు ఇంకా వారిని వెంటాడుతున్నాయి. ఇంకా కష్టపడుతూనే ఉన్నారు. అక్కడ తాగడానికి నీళ్లు దొరకవు. వారికి మరుగుదొడ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వదు. సిమెంటు, కాంక్రీటుతో ఇళ్ల నిర్మాణం కూడా నిషేధమే. అందుకనే, వారి ఇళ్లన్నీ కర్రలతోనే నిర్మితమై ఉంటాయి. పులులు, సింహాలు, పాములు, అడవి పందులు నిరంతరం సంచరించే దట్టమైన ఈ అడవుల్లో వారికి భద్రమైన నివాసం నిర్మించుకోవడం నిషేధం!గుత్తికోయలు పోడు వ్యవసాయం చేస్తారు. అంతా రెక్కల కష్టంతోనే. ఎందుకంటే అక్కడ ప్రొక్లెయినర్లు గాని, ట్రాక్టర్లు గాని ఉపయోగించకూడదు. రెక్కలు ముక్కలు చేసుకొని అడవిని సాగుచేస్తే, అటవీ అధికారులు పంటలోకి పశువులను తోలుతారు. వారి పొలం చెరిపేసి జామాయిలు నాటిస్తారు. వారితో గొడ్డు చాకిరి చేయించుకుని ఒక్క పైసా కూలి ఇవ్వరు. పోలీసులొచ్చి నక్సలైట్లు అంటారు. అన్నలొచ్చి పోలీసు ఇన్ఫార్మర్లు అంటారు. సమాజం వచ్చి మీరు ఇక్కడి వారు కాదు వలసకారులు ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేస్తుంది. చట్టం ప్రకారం 13 ఏళ్ళ పాటు ఒక చోట జీవిస్తే ఆ భూమి వారిదే. మూడేండ్లపాటు ఒకచోట నివసిస్తే ఓటు హక్కుకు, ఇతర సౌకర్యాలకు అర్హులవుతారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత వస్తుంది. నలభై సంవత్సరాలు ఇక్కడే స్థిరపడిన వారిని వెళ్లిపొమ్మంటే ఇప్పుడెక్కడికి పోవాలి. అనేక తరాల నుంచి తెలుగు రాష్ట్రాలలో ఖమ్మం, కొత్తగూడెం, విశాఖపట్టణం, విజయనగరం, తూర్పుగోదావరి, అల్లూరి సీతారామ రాజు, శ్రీకాకుళం అడవుల్లో స్థిరపడిన ఈ ఆదివాసులకు రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో చేర్చి గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలి. కానీ వారిని రాజకీయ పార్టీలను గెలిపించే ఓటర్లుగానూ, రాజకీయ నాయకుల సభలను జయప్రదం చేసే ప్రేక్షకులుగానూ మార్చారు. ఆస్తుల పంచాయతీ కాదు వారిది, ఆత్మగౌరవ సమస్య. ఆఫీసులకు వెళితే అవమానిస్తారు, ఎన్నికల్లో పోటీకి నిరాకరిస్తారు. ఒకే ఊరిని రెండుగా విభజించి ఒకటి రెవిన్యూ గ్రామం అనీ, మరొకటి వలస గ్రామం అనీ వివక్ష చూపిస్తారు. రెవిన్యూ గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలకు వారు అర్హులు. వలస గ్రామం అన్నాకా గుత్తి కోయల నివాసాలు వేటికీ అర్హత ఉండదు. వందలాది గ్రామాలలో లక్షలాది ప్రజలకు బడులు లేవు, రోడ్లు లేవు, కరెంట్ లేదు, ఆస్పత్రులు లేవు, ఉపాధి లేదు, ఉద్యోగాలు లేవుబీ అంతెందుకు వారి కులాన్ని గుర్తించే కుల ధ్రువీకరణ పత్రాలనూ జారీ చేయడం లేదు. వారిలో పరివర్తనకు ప్రభుత్వం చేస్తున్న కృషి మచ్చుకు ఒక్కటి కనబడలేదు. కులం సర్టిఫికెట్ లేకపోవడం వల్ల వారికి గుర్తింపు లేదు. మేమెవరు అనే ప్రశ్న వాళ్ళల్లో వారికే వస్తున్నది. గుత్తి కోయ అనే కులం రాష్ట్రపతి జారీ చేసిన జాబితాలో లేదు కాబట్టి మేము కులం సర్టిఫికెట్ ఇవ్వలేమని అధికారులు తెగేసి చెబుతున్నారు. దీనివల్ల ఏదో ఒక రకంగా ఎక్కడో ఒకరు పదవ తరగతి చదివితే వారికి ఇంటరు చదివే అవకాశం లేకుండా పోతుంది. కులం సర్టిఫికెట్ వారి ప్రగతికి పెద్ద అడ్డంకిగా మారిపోయింది. ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో హిమాచల్‌ప్రదేశ్ లోని 'హాతీ' కులం వారిని షెడ్యూల్డు తెగల జాబితాలో చేరుస్తూ పార్లమెంటు ఆమోదం తెలిపింది. కులాల చేర్పు, తొలగింపులు విషయంలో శాస్త్రీయత లేకుండా పోతున్నది. ఒక రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో ఉన్న వారి కులం మరొక రాష్ట్రంలో ఉండడం లేదు. దీని వల్ల తమ రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రాలకు వలస వెళ్లే వారికి కుల ధ్రువీకరణ పెద్ద తలనొప్పిగా మారుతున్నది. ఏక పౌరసత్వం గల దేశంలో ధ్రువీకరణ పత్రాలను రాష్ట్రాలకు పరిమితం చేస్తే ఇక ఆర్టికల్ 21 జీవించే హక్కుకు అర్థం ఏముంటుంది? ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్లే వారికి కుల గుర్తింపు వారి జీవితాల మీద ప్రభావితం చేస్తున్నది. కాబట్టి ప్రజల జీవితాల మీద ప్రభావం చూపే ఏ విధానాన్నయినా శాస్త్రీయమైన అధ్యయనం జరిపిన తరువాత, సాంకేతికమైన లోపాలు తలెత్తకుండా సామాజిక కోణంలో పరిశీలన చేసిన తరువాతనే రూపొందించాలి. అనేక రాష్ట్రాల సరిహద్దుల మధ్యన అడవుల్లో ఏ విధమైన సౌకర్యాలు లేని చోట జీవిస్తున్న గుత్తి కోయల మీద ఒకటి రెండు సంఘటనల ఆధారంగా మానవ ద్రోహ ముద్రలు వేసి హింసించడం న్యాయం కాదు. గుత్తి కోయలకు ఏదయినా పెద్ద సమస్య తలెత్తి వారి జిల్లాలోని ఉన్నతాధికారులను సంప్రదించాలంటే అనేక కిలోమీటర్లు నడకన వెళ్ళాలి. దట్టమైన కొండల నడుమ ప్రయాణం చేయాలి. ఈ నేపథ్యంలో హక్కుల కోసం పోరాటం చేయడం, హక్కులు సాధించుకోవడం కలగా మిగిలిపోతున్నది. వీరి కోసం వారంలో ఒక రోజైనా కలెక్టరు ప్రత్యేకంగా క్షేత్ర పర్యటనకు వెళ్లడం అవసరం. రాజ్యాంగంలో ఆర్టికల్ 15 చెప్పిన విధంగా కులం, జన్మస్థానం, మతం, ప్రాంతం వంటి వాటి ఆధారంగా వివక్ష చూపరాదు. వారిని మనలోవారిగా గుర్తించాలి. మనతో సమానంగా అవకాశాలు కల్పించాలి. అందుకు సాంకేతిక సమస్యలేమైనా అడ్డు వస్తే అధికారులు, పాలకులు శ్రద్ధ తీసుకుని చర్యలు తీసుకోవాలి.

# భారత్‌తో ప్రచండ వైఖరి



నేపాల్ ప్రధానిగా సిపిఎన్ – మావోయిస్టు సెంటర్ నాయకుడు పుష్పకమల్ దహల్ అలియాస్ ప్రచండ మూడోసారి బాధ్యతలు స్వీకరించారు. నేపాల్‌లో రాచరిక వ్యవస్థ అంతరించిన తర్వాత రాజకీయ అస్థిరత అనివార్యమైనట్టుగా కనిపిస్తోంది. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పార్టీలు సంకీర్ణాలుగా ఏర్పడి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. అయితే, సంకీర్ణం లోని భాగస్వామ్య పక్షాల మధ్య ప్రధాన మంత్రి పదవిపై తరచూ గొడవలు తలెత్తుతుండటంతో రాజకీయ అస్థిరతకు దారితీస్తోంది. నేపాల్ పార్లమెంటుకు గత నెలలో ఎన్నికలు జరిగాయి. ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాలేదు. పార్లమెంటులో మొత్తం స్థానాల సంఖ్య 275 కాగా, ప్రభుత్వం ఏర్పాటుకు138 సీట్లు అవసరం. సాధారణంగా సంకీర్ణ కూటముల్లో మెజారిటీ పార్టీ నాయకునికే పదవి దక్కుతూ ఉంటుంది. కానీ, ప్రచండ ప్రాతినిధ్యం వహిస్తున్న సీపీఎన్ మావోయిస్టు సెంటర్‌కి 32 స్థానాలు మాత్రమే వచ్చాయి. నేపాలీ కాంగ్రెస్ పార్టీకి 89 సీట్లు రాగా, సీపీఎన్ యుఎంఎల్ పార్టీకి 78 స్థానాలు లభించాయి. నేపాల్ రాజకీయాల్లో మాజీ ప్రధానులు ఎక్కువ మంది ఉండటానికి కారణం సంకీర్ణాలు ఎక్కువ కాలం నిలవకపోవడమే. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవుబాకీ ప్రచండకీ మధ్య ప్రధానమంత్రి పదవి పంపకం విషయంలో అంగీకారం కుదరకపోవడం వల్ల ప్రభుత్వం కూలిపోయింది. ఇప్పుడు ప్రచండ ప్రభుత్వం ఎంతకాలం ఉంటుందో తెలియదు. మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని సీపీఎన్ యూఎంఎల్ మద్దతుతో ప్రచండ ప్రధాని పదవిని చేపట్టారు. వీరిద్దరికీ రాజకీయంగా పొసగదు. ప్రచండ భారత్‌కి అనుకూలం కాగా, ఓలి చైనాకి అనుకూలం. ఓలీ చైనా మద్దతుతో భారత్‌పై దాదాపు యుద్ధాన్నే చేశారు. కాలాపానీ ప్రాంతం తమ దేశంలోనిదేనని వాదించారు. భారత్‌కి వ్యతిరేకంగా చైనాతో జత కట్టారు. ఓలీ మొదటి నుంచి అనుసరిస్తున్న తీరు వల్ల ఇరుదేశాల మధ్య ఘర్షణాత్మక వాతావరణం ఏర్పడింది. ఇప్పుడు ప్రచండకు తక్కువ స్థానాలున్నా, ఆయనకు మద్దతు ఇస్తున్న ప్రచండ ద్వారా భారత్‌తో ఘర్షణకు తలపడాలన్నది ఓలీ ఉద్దేశ్యం కావచ్చు. ఓలీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కి సన్నిహితుడు. ఓలీ ప్రధానిగా ఉన్నప్పుడే నేపాల్ మీదుగా మహామార్గాన్ని నిర్మించేందుకు జిన్‌పింగ్ పథకాన్ని రూపొందించారు. నేపాల్‌లో ఓలి తప్ప మిగిలిన పార్టీల్లో అధిక సంఖ్యాకులు చైనాకు సన్నిహితం కావడాన్ని వ్యతిరేకిస్తున్నారు. మహామార్గం నిర్మాణానికి భూటాన్ భూభాగాన్ని ఆక్రమించుకోవడానికి చైనా ప్రయత్నించింది. డోక్లామ్ వద్ద ఘర్షణకు అదే కారణం. భూటాన్‌కి మన దేశం ఇచ్చిన అభయం కారణంగా చైనా ప్రయత్నాలు నెరవేరలేదు. భారత మిత్ర దేశాలను, భారత పొరుగుదేశాలను సహాయం పేరిట తన వైపునకు తిప్పుకునేందుకు చైనా ప్రయత్నిస్తోంది. అలాగే, సాయం పేరిట ఆయా దేశాలను శాశ్వతంగా తనపై ఆధారపడేట్టు చేస్తోంది. నేపాల్‌లో ప్రధాని పదవి నుంచి ఓలీ దిగిపోయిన తర్వాత అధికారంలో ఉన్న ప్రభుత్వం చైనాతో అంటీఅంటనట్టుగా వ్యవహరించింది. ఇప్పుడు ఓలీ ఒత్తిడి కారణంగా, ప్రచండ ప్రభుత్వం తన అభిప్రాయాలకు విరుద్ధంగా చైనాతో సానుకూలంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం వెనుక చైనా హస్తం ఉందనే అనుమానాలు నిరాధారం కాదు. నేపాల్ మీదుగా రహదారులు నిర్మించడం, సహజవనరులను దోచుకోవడం చైనా లక్ష్యంగా కనిపిస్తోంది. భారత్‌తో సన్నిహితంగా ఉన్న దేశాలను భారత్‌కి దూరం చేసి ఆధిపత్యాన్ని సాధించడమే చైనా ఎత్తుగడ. అయితే, ఓలీ ఒత్తిడిని ప్రచండ ఎంత వరకూ తట్టుకుని నిలబడతారో వేచి చూడాలి. కిందటిసారి ప్రధానిగా ప్రమాణం చేసిన వెంటనే ప్రచండ చైనా పర్యటనకు వెళ్లలేదని జిన్‌పింగ్ ఆగ్రహించారు.

ఈసారి అలాంటి పరిస్థితి ఏర్పడకుండా ప్రచండ జాగ్రత్త పడాల్సి ఉంటుంది. ప్రచండకు మన దేశంలోని కమ్యూనిస్టు పార్టీలు, ఇతర లౌకిక పార్టీలతో పాటు మన ప్రధాని మోడీతో మంచి సంబంధాలున్నాయి. ప్రచండకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇరు దేశాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని మోడీ ఆకాంక్షించారు. మోడీతో సత్సంబంధాలను జిన్‌పింగ్ ఎంతవరకూ అంగీకరిస్తారో వేచి చూడాలి. అంతేకాకుండా చైనాకి వ్యతిరేకంగా అమెరికా ఏర్పాటు చేసిన క్వాడ్ కూటమిలో భారత్ భాగస్వామి కావడం చైనాకు కంటకింపుగా ఉంది. ఈ నేపథ్యం నుంచి పరిశీలిస్తే నేపాల్‌ని కంట్రోల్ చేయడానికి చైనా ప్రయత్నించవచ్చు. ప్రచండ భారత్‌కి అనుకూలుడే అయినా ఓలీ ఒత్తిడి కారణంగా దూరం కావచ్చు. పొరుగుదేశంలో పరిణామాల ప్రభావం మన దేశంపై ఉండవచ్చు.

# చైనా మేకపోతు గాంభీర్యం!




చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మనదేశంలో పర్యటనకు వచ్చినప్పుడు లడఖ్ ప్రాంతంలో చైనీస్ సైనికుల ప్రవేశం అప్పట్లో తీవ్ర సంచలనాన్ని కలిగించింది. చైనీస్ సైనికుల కదలికలపై మన ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో తమ సైనికులను జిన్‌పింగ్ వెనక్కి వెళ్ళమని ఆదేశించారు. భారత రక్షణ బలగాలను తక్కువగా అంచనా వేసి చైనా మరోసారి అదే తరహాలో తోక జాడించింది. సరిహద్దు దేశమైన భారత్‌ని అన్ని విషయాల్లో తక్కువగా అంచనా వేస్తున్న చైనా రెండేళ్ళ క్రితం లడఖ్ తూర్పు ప్రాంతంలో గాల్వాన్ ప్రాంతంలోకి చొచ్చుకుని వచ్చి ఘర్షణకు దిగింది. ఈ ఘర్షణలో 20 మంది భారత సైనికులు మరణించారు. అటువైపు ఇంకా రెట్టింపు మంది మరణించి ఉంటారని అంచనా. అదేమీ లేదంటూనే చైనా ఈ మధ్యనే తమ సైనికుల మరణాలు వాస్తవమేనని ఒప్పుకుంది. ఇప్పుడు తాజాగా అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ ప్రాంతంలో ఈనెల 9వ తేదీన భారత సైన్యానికి భారీ నష్టాన్ని కలిగిద్దామని చైనా వ్యూహం పన్నింది. అయితే, మన సైన్యం ముందు చూపు కారణంగా చైనా వ్యూహం పటాపంచలైంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మన ప్రధాని నరేంద్రమోడీతో జి–23 శిఖరాగ్ర సమావేశాల్లో కలుసుకున్న కొద్ది రోజులకే ఆ ప్రాంతంలో చైనా సేనల కదలికలు పెరిగాయి. దీనిని మన సేనలు పసిగట్టి భారత బెటాలియన్ కమాండర్లు ఉన్నతాధికారులకు తెలియజేయడం, వారు అప్రమత్తమై మన సేనల సంఖ్యను పెంచడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలోనే యాంగ్జే ప్రాంతంలో హిమపాతం ఎక్కువగా ఉండటంతో చైనా తన సేనలను క్రమంగా మన దేశంలోకి చొప్పించేందుకు ప్రయత్నించింది. యాగ్జే ప్రాంతంలో భారత సైనికులు ఎక్కువ ఉండకపోవచ్చని తక్కువ అంచనా వేసిన చైనా హిమపాతం మాటున తమ సేనలను మన దేశంలోకి పంపడం మొదలు పెట్టింది. దీనిని పసిగట్టిన మన భద్రతా దళాలు క్విక్ రియాక్షన్ టీమ్‌లను రంగంలోకి దింపింది. భారత్ బలగాలను చూసి చైనా సైనికులు నివ్వెరపోయారు. భారత్ వైపున ఇంత మంది సైనికులు దూసుకుని వస్తారని చైనా కమాండర్లు ఊహించలేకపోవడమే కారణం. చైనా సైనికులు తోకముడి చినప్పటికీ మన జవాన్లు వెంటపడి చితకబాదారు. ఇదంతా గమనిస్తున్న చైనా కమాండర్లు గాలిలోకి కాల్పులు జరిపారు. చైనా వ్యూహం ఫలించి ఉంటే మన సేనలు అధిక సంఖ్యలో హతమయ్యేవి. చైనా వ్యూహం బెడిసి కొట్టింది. ఆర్థికంగా ఎంతో పురోభివృద్ధిని సాధించామని చెప్పుకుంటున్న చైనా సైనికంగా మన దేశంతో తలపడే శక్తిని కలిగి లేదని ఈ ఘటనలు రుజువు చేస్తున్నాయి. గాల్వాన్‌లో ఎదురుదాడికి సిద్ధపడిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఎ) దళాలు యాగ్జే ప్రాంతంలో మాత్రం చావు దెబ్బతిన్నాయి. టిబెట్‌లోని బాంగ్డా ఎయిర్‌బేస్‌లో భారీ సంఖ్యలో డ్రోన్‌లనూ, జెట్‌లనూ చైనా మోహరించింది. ఇందుకు సంబంధించి అత్యంత శక్తివంతమైన ఉపగ్రహ చిత్రాలు లభ్యం కావడంతో మన సేనలు మరింత అప్రమత్తమయ్యాయి. మొత్తం మీద చైనా వ్యూహాన్ని తిప్పికొట్టడంలో మన వారి యత్నాలు ఫలించాయి. చైనా ఆర్థికంగా బాగా ఎదిగిన మాట వాస్తవమే. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం పదకొండువేల కోట్ల డాలర్ల పైనే ఉంటుంది. ఇందులో బీజింగ్ నుంచి భారత్‌కి పెరిగిన దిగుమతులే ఎక్కువ. భారత్‌కి దిగుమతుల్లో చైనా వాటా 15 శాతం ఉంది. ఈ వాపును బలుపు అనుకుంటూ భారత్‌ని ఎలా గైనా దెబ్బతీయాలని చైనా ఇలాంటి సందర్భాలను వినియోగించుకుంటోంది. చివరికి అప్రదిష్ట పాలవు తోంది. భారత ప్రధానిని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కలుసుకున్న తర్వాత కొద్ది రోజులకే ఇలాంటి పరిణా మాలు ప్రతీసారి చోటు చేసుకోవడాన్ని బట్టి చైనా తన తడఖా ఏమిటో చూపాలని అనుకుంటున్నట్టు తెలు స్తున్నది. అయితే, భారత్ సైనిక శక్తిని అంచనా వేయ డంలో మొదటి నుంచి చైనా అంచనాలు తలకిందుల వుతున్నాయి.

అంతర్జాతీయంగా కూడా భారత్‌ని బలహీ నపర్చేందుకు ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలి వంటి వేదికలను చైనా ఉపయోగించుకుంటోంది. చైనా పోకడలను ఎప్పటికప్పుడు మన సేనలు పసిగడుతూ పిఎల్‌ఎ దళాలను తరిమి కొట్టడం వల్ల చైనా వ్యూహాలు చెల్లాచెదరవుతున్నాయి. భద్రతామండలిలో కూడా చైనా తన వీటో పవర్‌ని ఉపయోగించి భారత్‌ని బలహీనపర్చేందుకు చాలా సార్లు ప్రయత్నించింది. సైని కంగా, దౌత్యపరంగా భారత్‌ని ఎదిరించడం కష్టమనిమ చైనా తెలుసుకునేట్టు మన ప్రభుత్వం చేయగలిగింది. మరో వంక చైనాలో మళ్ళీ విజృంభించిన కరోనా వల్ల అసంఖ్యాకంగా జనం మృత్యువాత పడుతున్నారు. తైవాన్‌లో పరిస్థితికూడాచైనాకు ప్రతికూలంగానే ఉంది. ఇన్ని ప్రతికూలతలు వెంటాడుతున్నప్పటికీ చైనా మేకపోతు గాంభీర్యాన్ని ప్రద ర్శిస్తోంది.

# ప్రశ్న చావదు

భూకబ్జా బకాసురుడా
ప్రజా ఖజానా లూటీ ఘాతకుడా..
విద్య, వైద్యం, ఉపాధి వ్యాపార కుబేరుడా
సంక్షేమ వారసుడా..సంక్షోభకుడా..
దేశ పాలకుడా..! దళారీ పాలకూడా ..!
పీడకుడా..!
ప్రశ్నించటమే నేరమా.!?
అడగటమే అన్యాయమా..!?
వ్యతిరేకించటమే శాపమా..?
హక్కులను అడిగితే
ఉక్కు పాదంతో అణిచివేసిన
ఉద్యమిస్తే లాఠీ ఝుళిపించిన
స్వేచ్ఛను కోరితే అరెస్టు చేసిన
అప్రజాస్వామిక విధానాన్ని
ఎదిరించి నిలబడితే బందుక గురిపెట్టిన..
అవినీతి, అక్రమాలు ఎన్నాళ్ళు
ఎన్నేళ్ళని నినదిస్తే బంధించిన..
దౌర్జన్యాన్ని ధిక్కరిస్తే..ఉన్మాదంపై
గొంతు విప్పితే ఉరితాడు బిగించిన
తిరగబడ్డ నాయకులను తొక్కేసినా..
ప్రశ్నించటం ఆగదు!..ప్రశ్న చావదు!
మానవ మేధస్సులో ప్రశ్న
మళ్ళీ జనిస్తుంది.
ప్రజల ఆక్రోశం తరాలు గడిచిన
ఎగిసిపడే కెరటంలా ప్రశ్న జ్వలిస్తుంది.
నిరంకుశ పాలనా వ్యవస్థను దహించి



వేస్తుంది..!
ప్రశ్న ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి
నూతన ప్రజాస్వామ్యక వ్యవస్థకు
పురుడు పోస్తూ..! స్వేచ్ఛను అన్వేషిస్తూ.!
సమ సమాజ స్థాపన సాధన కోసం
ఎర్ర బావుటాలా.. స్వేచ్ఛ ప్రశ్నై
శ్రమిస్తుంది..!
శ్రామిక రాజ్యానికి జీవం పోస్తుంది.
ప్రశ్నించటం ఆగదు!..ప్రశ్న చావదు!

**– ఎస్. కె. బాజీ సైదా,**

## జగనన్న శాశ్వత భూహక్కు పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు



కంచికచర్ల డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి జగన న్న శాశ్వత భూహక్కు పథకం ద్వారా లబ్ధిదారులకు భూహక్కు పట్టా పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ అజయ్ కుమార్ ఆర్డిఓ రవీంద్ర స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు పాల్గొన్నారుభూ ఈ కా ర్యక్రమం ద్వారా శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు జాయింట్ కలెక్టర్ నూపూర్ అ జయ్ కుమార్ తో కలిసి హక్కుదారులకు పట్టాలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రాష్ట్ర రెవి న్యూ చరిత్రలో అమోఘ సంస్కరణకు చర్యలు తీసు కున్నారని , రాష్ట్రంలో ఉన్న రైతుల మరియు ప్రజల భూ వివాదాల పరిష్కారానికి శాశ్వత భూహక్కు భూ రక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు ,ముఖ్య మం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి భూమిపై హక్కులకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని, అందుకే రై తుల ప్రయోజనాల కోసం రీసర్వే భూములను నిర్ణ యించారని ,100 ఏళ్ల తర్వాత రీసర్వే చేస్తున్నామని, రికార్డుల తప్పులతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు ,అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉప యోగించి తప్పులకు అవకాశం ఇవ్వకుండా.. రికార్డు లను డిజిటలైజ్ చేయడానికి ఇది జరుగుతోందన్నారు .భూ రికార్డులు లేవనే సమస్య ఉండదని, ప్రజలందరి సౌకర్యార్థం కచ్చితమైన కొలతలు ఆన్‌లైన్‌లో అం దు బాటులో ఉంటాయన్నారు, సాదా బైనామా అగ్రిమెం ట్లు ఉన్న భూములను అనుభవిస్తున్న రైతులకు పట్టా దార్ పాసుపుస్తకాలు అందజేస్తారన్నారు , పరిటాల గ్రామంలో 2021 ఖాతాలకు రిసర్వే జరిగిందని సర్వే కు ముందు గ్రామంలో 6201 ఎకరాలు ఉండగా రి స ర్వే తర్వాత హద్దులు నిర్ణయించి 6183 ఎకరాలుగా తేల్చారని , ఆ హక్కుదారులకు పట్టాలను పంపిణీ చే స్తున్నామన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జోష్ణ , ఎంపీపీ మలక బషీర్ ,జడ్పి టిసి వేల్పుల ప్రశాంతి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్ , నాయకులు చింతా రవీంద్ర స్థా నిక ఎమ్మార్వో ,ఎంపీడీవో తదితరులు పాల్గొన్నా రు

## బహిరంగ ప్రకటన

(నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, దాచేపల్లి మండలం, నడికుడి గ్రామం డి.నెం.4-5 కాపురస్తురాలు యానాల గోవిందు గారి భార్య అరుణ సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది. ఏమనగా నా క్లయింటు యొక్క భర్తగారు యానాల గోవిందు గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.16-5-1994న నడికుడి గ్రామం వాస్తవ్యులైన గోళ్ళ పేరయ్య కుమారుడు లచ్చయ్య గారి వద్ద నుండి దఖలు రిజిస్ట్రేషన్ ద్వారా పొందియున్నారు. ది.21-03-2022న యానాల గోవిందు గారు మరణించియున్నారు. సదరు యానాల గోవిందు మరణానంతరం వారసత్వ రిత్యా సదరు ఆస్థికి నా క్లయింటు యనాల అరుణ గారి స్వాధీనంలో ఉండి ఉండెను. సదరు నా క్లయింటు చోళ మండలం ఇన్వెస్ట్మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL) నరసరావుపేట వారిని రుణం కొరకు సంప్రదించియున్నారు.

కావున ఆస్తి గోళ్ళ లచ్చయ్య గారి ద్వారా ది.16-05-1994న యానాల గోవిందు గారి దఖలు రిజిష్టర్ ద్వారా పొందిన ద.నెం. 724/1994గా ఎస్.ఆర్.ఒ గురజాల రిజిష్టర్ ద్వారా పొందిన దస్తావేజు పోయిందని దొరికి ఉండలేదని చెప్పి సదరు ఆస్థిపై చోళ మండలం ఇన్వెస్ట్మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (CIFCL) వారి రుణము కొరకు సంప్రదించి ఉన్నందున షెడ్యూల్ ఆస్థిపై గాని, పోయిన దస్తావేజు పైన గాని మరియు పొందు రుణము పై గాని ఎవరికైన ఏ విధమైన అభ్యంతరాలు, క్లయిమ్లు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలు ఉన్నచో 7 రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈ క్రింది అడ్రస్కు తెలియజేయవలెను. గడువు లోపల ఎటువంటి క్లయిమ్లు తెలియజేయనిచో నిప్పేచి ఆస్థిగా భావించవలెను. మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నా క్లయింట్ హక్కులకు బైండు చేయజాలవు.

### షెడ్యూలు :

గుంటూరు డి. గురజాల సబ్ డివిజన్, నడికూడి గ్రామం, డోర్ నెం. 4-5, రుకు సమీపముగా 91చగ నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు : బజారు, దక్షిణం : గల్లీ బజారు, పడమర : వేముల అంతమ్మ ఖాళీ స్థలం, ఉత్తరం : చిట్టిప్రోలు చిన్న పుల్లయ్య లోగిలి. ఈ హద్దుల మధ్య గల తూర్పు, పడమర 13 గజములు, ఉత్తరం, దక్షిణం 7 గజములు వెరశి 91 చ౹౹ గజముల 6వ పంక్తిలో హంసపాదు.

**కావూరి రామకృష్ణ**
**అడ్వకేట్**
**Door. No 10-11**
**%గురజాల మండలం**
**గురజాల పల్నాడు జిల్లా**
**ఫోన్ నెంబర్ 9949 144 606..)**

# నవరత్నాలు.. బై యాన్యువల్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా



అమలాపురం డిసెంబర్ 27 ప్రజాపాలన ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులైన చిట్టచివరి లబ్ధిదారుని వరకు అందించాలనే సంకల్పం, సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని మరల అవకాశాన్ని కల్పించాలని సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిలో రెండు సార్లు నవరత్నాలు బై యాన్యువల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా తెలిపారు. మంగళ వారం రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ నెల బై య్యాన్యువల్ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి తాడేపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ విధానం ద్వారా లబ్ధిదారుల ఖాతాలో సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా జమ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ చిట్టచివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ ఫలాల లబ్ధిని అందించాలనే సంకల్పంతో అర్హులై ఉండి పొరపాటున ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశం ఇవ్వడం జరుగుతుందని లబ్ధి పొందని వారు తమ పరిధిలోని గ్రామ /వార్డు సచివాలయాలకు మరల దరఖాస్తులు సమర్పించిన యెడల వాటిని పునఃపరిశీలించి అర్హత ఉన్న వారందరికీ డిసెంబరు మాసం నుండి మే మాసం వరకు తదుపరి వచ్చే జూన్ మాసంలోనూ, జూన్ మాసం నుండి నవంబరు మాసం వరకు సంక్షేమ పథకాల లబ్ధిని డిసెంబర్ మాసంలోనూ అందించడం పరిపాటిగా వస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరికవే అర్హత మరియు ప్రామాణికంగా పలు సంక్షేమ పథకాలను వివక్షతకు లంచాలకు తావు లేకుండా నేరుగా నగదు బదిలీ విధానం ద్వారా జమ చేస్తుందన్నారు .అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాలను అందుపుచ్చుకొని లబ్ధిని పొంది జీవితాల్లో వెలుగులు నింపుకోవాలన్నదే ప్రభుత్వ ఆకాంక్షను ఆయన తెలిపారు. పాలనకు అద్దంపట్టే విధంగా అధికార యంత్రాంగం పనిచేస్తూ లక్షిత వర్గాలకు మేలు చేకూర్చాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఎవరైనా లబ్ధిదారుడు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరని పక్షంలో ఆందోళన చెందాల్సిన పని లేదని ఆయన స్పష్టం చేశారు జిల్లావ్యాప్తంగా 11 సంక్షేమ పథకాలు సంబంధించి 9,968 లబ్ధిదారులకు 24 కోట్ల 42 లక్షల 76 వేల 455 రూపాయల మేర లబ్ధి చేకూరిందన్నారు వీటిలో డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల భీమా కింద 2021 ఖరీఫ్ సీజన్లో 1,072 మంది రైతులకు 12 కోట్ల 33 లక్షల 63,005లు, జగనన్న అమ్మ ఒడి కింద 2965 మంది లబ్ధిదారులకు మూడు కోట్ల 85 లక్షల 45 వేలు, జగనన్న విద్యా దీవెన కింద 1,998 మంది లబ్ధిదారులకు రెండు కోట్ల 74, వేలు, వైయస్సార్ కాపు నేస్తం కింద 1,426 మందికి రెండు కోట్ల 13 లక్షల 90 వేలు, వైయస్సార్ చేయూత కింద 993 మందికి ఒక కోటి 86 లక్షల 18 వేల 750 రూపాయలు, వైయస్సార్ వసతి దీవెన కింద 861 మందికి 67 లక్షల 81 వేల 700 రూపాయలు, వైయస్సార్ మత్స్యకార భరోసా కింద 286 మంది లబ్ధిదారులకు 28 లక్షల 60 వేలు, వైయస్సార్ నేతన్న నేస్తం కింద 102 మంది లబ్ధిదారుల కు 24 లక్షల 48 వేలు, వైయస్సార్ వాహన మిత్ర కింద 189 మంది లబ్ధిదారులకు 18 లక్షల 90 వేలు, ఈ బీసీ నేస్తం కింద 44 మంది లబ్ధిదారులకు 6 లక్షల 60 వేలు, జగనన్న చేదోడు కింద 32 మంది లబ్ధిదారులకు 3 లక్షల 20 వేలు, లబ్ధిని చెక్కుల రూపంలో లబ్ధిదా రులకు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా బండారు లంక, కావవరం గ్రామానికి చెందిన లబ్ధిదా రులు పడవల గోపి సుందరి కొండా సూర్య నారాయణమ్మ, పద్మలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ లబ్ధిని గూర్చి తమ స్పందనను జిల్లా కలెక్టర్ వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి కాకి నాగే శ్వరరావు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి జ్యోతిలక్ష్మి దేవి బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ టి వెంకటేశ్వర్లు ఏపీ డి ఎం ఎం జిలాని లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్న జనపరెడ్డి సుబ్బారావు (బాబు)





జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి. :కాకినాడ జిల్లా, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ భవనం నందు జగ్గంపేట శాసనసభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా జనపరెడ్డి సుబ్బారావు (బాబు) వారి కార్యవర్గాన్ని బుధవారం పరిణయ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర మార్కెట్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలియజేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థను ప్రక్షాళన చేసే విధంగా ప్రజలందరికీ పరిపాలన అందుబాటులో ఉండే విధంగా సుమారుగా జగ్గంపేట నియోజకవర్గం లో సుమారు 1500 మంది వాలంటీర్లు ఉన్నారని, ఒక్కో వాలంటీర్ కు ఒక మహిళ, ఒక పురుషుడు గృహ సారథులుగా ఉంటారని తెలియజేశారు. నియోజకవర్గంలో 88 సచివాలయాలు ఉన్నాయని ,ప్రతి సచివాలయానికి ముగ్గురు చొప్పున కన్వీనర్లను వేయడం జరిగిందని, కన్వీనర్లలో ఒక మహిళ ఇద్దరు పురుషులు ఉంటారని తెలియజేశారు. సచివాలయ పరిధిలో ఏర్పరిచిన కన్వీనర్లకు, వాలంటీర్ పరిధిలో ఏర్పరిచిన గృహ సారథులకు కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు దిశ నిర్దేశం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వస్తారని వచ్చిన వారందరికీ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కరోనా మళ్లీ మొదలవుతున్న కారణంగా ఈ సంవత్సరం కూడా నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూరి నాగబాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఒమ్మి రఘురాం, కందుల చిట్టిబాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు) నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపిటీసీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని పరిటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 8 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ -ట్యాబ్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మంగళవారం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు , వి ద్యాభివృద్ధికి రూ.55 వేల కోట్లు ఖర్చు చేయడమే కా కుండా నాడు -నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పా ఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృ ద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు , విద్యార్థులకు నాణ్య మైన విద్యనందించే క్రమంలో భాగంగా 8 వ తరగతికి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్ లు ప్రభుత్వం అం దిస్తుందని , పాఠశాల స్థాయి నుంచి కమ్యూనికేషన్స్ స్కిల్స్ అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు ఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జో ష్ణ , ఎంపీపీ మలక్ బషీర్, జడ్పీటిసి వేల్పుల ప్రశాంతి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మార్త రజని శ్రీనివాస్ , నాయకులు చింతా రవీంద్ర , కంచర్ల పద్మావతి ,పాఠ శాల విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు

## క్రీడా మైదానంలో కాంక్రీట్ పనులు చేయిస్తున్న బొల్లినేని జగన్నాథం నాయుడు



శ్రీకాళహస్తి - ప్రజాపాలన ప్రతినిధి :శ్రీకాళహస్తి మండలం వెలమ పాడు గ్రామంలోని స్కూల్ ఆవరణంలో వున్న ప్లే గ్రౌండ్ లో క్రికెట్ ఆటగాళ్ల కోసం సిమెంట్ కాంక్రీటుతో మేట్ ను ప్రముఖ జేకే స్టీల్స్ అధినేత బొల్లినేని జగన్నాథం నాయుడు వేయిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెటర్ల కోరిక మేరకు తాను గ్రౌండ్ ను సిమెంట్ కాంక్రీట్ పనులు చేయిస్తున్నామన్నారు.

## ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించేందుకు మద్దతు తెలిపిన రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 27.: ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించేందుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీకి ఆంధ్ర ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కాల్వ రవి అభివృద్ధి కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ బొమ్మనీ ఇండియన్ కరెన్సీ మీద ముద్రించాలని గత పది సంవత్సరాల నుంచి ఆంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి చేస్తున్న పోరాటం నేడు ఉగ్రరూపం ధల్చాతుంది. ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ కాల్వ రవి చేస్తున్న పోరాటానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాల్వ రవి మాట్లాడుతూ రాహుల్ గాంధీకి మా ఆంధ్ర ఎమ్మార్పీఎస్ తరుపున మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ తరుపున మా ధన్యవాదాలు, అలాగే పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ పార్లమెంట్ లో ఈ అంశం పై ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీ ఎంపీ మనీష్ తివారీ కి ధన్యవాదాలు. అదేవిధంగా ప్రతి ఒక్క ఎంపీ కూడ మా పోరాటానికి మద్దతు తెలియజేయాలని కోరారు. అంబేద్కర్ చిత్రపటం కరెన్సీ పై ముద్రించాలని ఎన్నో ఏళ్లుగా చేస్తున్న ఉద్యమం ఇప్పటికీ అన్ని వర్గాల్లో ఆలోచన కలగజేసింది అని అన్నారు. ఆంధ్ర ఎంఆర్పిఎస్ చేస్తున్న ఈ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని పార్లమెంటులో ఉన్న అన్ని పార్టీ ఎంపీలు ఈ విషయమై పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని అన్నారు. అంబేద్కర్ ఒక మతాని కి ఒక కులానికి చెందిన వాడు కాదని ప్రపంచంలో ఉన్న వ్యక్తులలో అంబేద్కర్ ఒక గొప్ప వ్యక్తిని అన్నారు అలాంటి మహానుభావుడిని ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రిస్తే ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ అభిమానులు సంతోషిస్తారని అన్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి ఇ దేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో మాజీ ఎ మ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని ప్రస్తు తం రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారుఈ సందర్భంగా తాతయ్య మా ట్లాడుతూ ప్రజల ఆదాయాన్ని పెంచేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకో కుండా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెం చి ప్రజలు పస్తులుండే పరిస్థితి సృష్టించింది అన్నారు. చెత్త పన్ను, మరుగుదొడ్ల పన్ను, రిజిస్ట్రేషన్ చార్జీలు వంటి పన్నులతో ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నార న్నారుఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అ ధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, వార్డ్ కౌన్సిలర్ సామినేని మనోహర్, మీర, నరెడ్ల జయరెడ్డి , జార్జి తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ల నిలిపివేత దుర్మార్గ చర్య



నరసాపురం, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : పేదలకు, వికలాంగులకు ప్రభుత్వం అందజేసే సామాజిక పెన్షన్లను రద్దు చేస్తామని పట్టణంలో సుమారు 590 మంది పెన్షనుదారులకు నోటీసులు ఇవ్వడం దారుణమని వారి పెన్షన్లను తక్షణమే పునరుద్ధించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పలువురు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాసుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు తెదేపా నాయకులు మాట్లాడుతూ 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నేడు కుంటి సాకులతో నిరుపేదలకు, వికలాంగులకు వృద్ధులకు పెన్షన్లు తీసివేయడం దుర్మార్గ చర్య అని వారు విమర్శించారు. తీసివేసిన పెన్షన్లను పునరుద్ధరించేంతవరకు తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 31 వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పార్టీ సీనియర్ నేతలు అధికారి అనంతరామారావు, పొన్నాల నాగబాబు, తిరుమాని శశిదేవి, భారత లక్ష్మణ్, సంకు భాస్కర నాయుడు, కోరాడ పాపారావు, మల్లాడి మూర్తి, గుడాల సునీత నాని, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటర్ రింగ్ నెంబర్‌గా కోటా సుబ్బు...



పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 27. (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోటర్ రింగ్ మెంబర్గా చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన కోటా సుబ్బును నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చారు. ఆరోగ్య శాఖ మంత్రి రజిని సుబ్బును అభినందన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన విషయాలను న్యాయపరంగా జరిపి వాళ్ళకి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనటరింగ్ నెంబర్ కోటా సుబ్బు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ నెంబర్ను ఇచ్చారని ఎస్సీ ఎస్టీలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ న్యాయం చేస్తానని తెలిపారు .ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి రజిని కి కృతజ్ఞతలు తెలిపారు.

## పొన్నూరు మండలంలో వరి కోత ప్రయోగాలు



పొన్నూరు డిసెంబర్27( ప్రజా పాలన ప్రతినిధి) :ఈ ఏడాది ఖరీఫ్ కాలానికి పంట కోత ప్రయోగాలను పొన్నూరు వ్యవసాయ సంచాలకులు సిహెచ్. తిరుమల దేవి ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరులో సౌపాటి వెంకాయమ్మ వరి పైరు నూర్పిడి చేయగా 20 బస్తాలు ఎకరాకు దిగుబడి వచ్చాయని అలానే దేవరపల్లి దావీదు వరి పైరు పొలంలో వచ్చిన వరి దిగుబడి ఎకరానికి 42 బస్తాలు నిర్ణయించారు. 5లి5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో పైరు దిగుబడి ?అంచనాలు నిర్ణయించినట్లు ఏవో దేగల వెంకట్రామయ్య తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది చందు సరిత, ఆర్.బి.కె మిత్ర సాయి రైతులు పాల్గొన్నారు.

## యువత ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన బూదాల కళ్యాణ్



సమాజ హితం కోసం అనాధల కోసం, వృద్ధులు, వికలాంగుల కోసం నిరుద్యోగ యువత కోసం స్థాపించిన "యువత ఫౌండేషన్" ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పెద్ద చెఱువు లో గల సెయింట్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు యువత ఫౌండేషన్ చైర్మన్ బూదాల కళ్యాణ్ తెలిపారు. చలికాలం చేరువై మంచి తెరలు కమ్ముకొస్తున్న తరుణంలో వృద్ధులు చలికి వణికిపోతున్న నేపథ్యంలో వారికి ఏదైనా సహాయం చేయాలని వంకాయలపాటి రవి సూచనల మేరకు 20 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ నిర్వహించినట్లు తెలిపారు భవిష్యత్తులో సమాజ హితం కోసం ముందుండి వారికి చేదోడు వాదోడుగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని బూదాల కళ్యాణ్ పేర్కొన్నారు

## పేదల పక్షపాతి సిపిఐ సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి: కాసా రాంబాబు




రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్27): పల్నాడు జిల్లా,రొంపిచర్ల మండలం:పేద ప్రజల పక్షపాతి సిపిఐ అని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. స్థానిక చెరువుకట్ట సెంటర్లో మంగళవారం సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ జెండా ను సిపిఐ మండల సీనియర్ నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. సిపిఐ జిందాబాద్ అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావం నుండి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కొరకు ఉద్యమించిందని అన్నారు. బ్రిటీష్ వలస పాలన నుండి దేశ విముక్తి కోసం సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదమును ఇచ్చింది సిపిఐ అని అన్నారు. నిజాం నవాబు పాలనలో వెట్టిచాకిరీ క్రింద బలవుతున్న పేద ప్రజలను తెలంగాణా సాయుధ పోరాటం చేసి సిపిఐ విముక్తులను చేసిందని ఆయన గుర్తు చేశారు. కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సిపిఐ అండగా ఉంటుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఐ ప్రజలను చైతన్య పరచి ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పలపాటి రంగయ్య, ప్రజానాట్య మండలి ఏరియా కార్యదర్శి షేక్ చిన జాన్ సైదా, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, సిపిఐ మండల నాయకులు ముప్పూరి మధుసూదనరావు, పిడెం హుస్సేన్, ఆంజనేయులు, ఏఐటియుసి నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన జగన్ పరిపాలన



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 27: జ్యోతుల నవీన్ పాదయాత్ర జగ్గంపేట మండలం తొమ్మిదవ రోజు జగ్గంపేట టౌన్ లో మూడవ రోజు సాగింది మర్రి మొక్క వీధి, సంఘపు వీధి, డాక్టర్ రమేష్ గారి వీధి, మారిశెట్టి రాము గారి విధి సత్య వేణి పేట, గద్దె పేట, కోనేటి వీధి, పూర్తిచేసుకుని సీతానగరం గ్రామం చేరుకుంది. పాదయాత్రలో మహిళలతో, స్థానిక ప్రజలతో ఆప్యాయతతో మాట్లాడి మూడున్నర ఏళ్ళ వైసీపీ పాలనలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఈ మూడున్నర ఏళ్ళ జగన్ రెడ్డి పాలనలో అన్నీ వర్గాల ప్రజలు విసుగెత్తి పోయారని, బీసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, బడుగు బలహీనవర్గాల ప్రజలకు జగన్ రెడ్డి వెన్నుపోటు పొడిచారన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో అన్నీ వర్గాలకు సంక్షేమం అందిస్తే, నేడు జగన్ అన్నీ వర్గాలకు సంక్షోభాన్ని మిగిల్చాడు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోవర్షాలతో వరదలతో నీట మునిగి పంటలను నష్ట పోతున్నారని ప్రజల సమస్యను సత్వరంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో నాడు చంద్రబాబు రైతులకు నష్టపరిహారం సకాలంలో చెల్లించేవారన్నారు . ఈ మూడున్నర ఏళ్ల కాలంలో రాష్ట్ర అభివృద్ధి ఒక్క అంగుళం కూడా ముందుకు సాగలేదని, కొత్తగా పింఛన్లు తొలగించి పేదవారి కడుపుపై కొట్టడం సిగ్గుచేటు అన్నారు. ఈ మూడున్నర ఏళ్ళ కాలంలో ప్రజా ఆమోద యోగ్యమైన పని ఒక్కటి కూడా చేయలేదని, ఈ ప్రభుత్వ నియంత పోకడలకు ప్రజలంతా విసుగెత్తిపోయారని, రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టెందుకు సిద్ధం అయ్యారన్నారు.. ప్రజా సమస్యల పరిష్కారం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యం అని, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కారం చేయటం, జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, నేదురి గణేష్, కోండ్రోతు శ్రీను, జీను రాంబాబు, పీలామహేష్, బోండా రాజేష్, నండ్ల చిరంజీవి, సాంబత్తుల చంద్రశేఖర్, కోడూరి రమేష్, దేగల సత్తిబాబు, కొత్త నాగ పండు, మారిశెట్టి రాధా, చెలికాని హరి గోపాల్, వాకారెడ్డి, మానేపల్లి సాయి, చందక శంకర్, కంది తాతాజీ, ప్రేమ స్వరూప్ బుజ్జి, పలివెల ఏసురాజు, అల్లు అంజిబాబు, కొండ్రోతు సూర్య కృష్ణ, సుంకర రాజు, గెడ్డమూరి బాబ్జి, మారిశెట్టి గంగ, కింగం రామకృష్ణ, తాండ్రుతు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన విద్యార్థులను అభినందించిన మద్దిరెడ్డి



విస్సన్నపేట ప్రజా పాలన ప్రతినిది: విస్సన్న పేట మండలంలోని వేమిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎన్నికైన విద్యార్థినీ విద్యార్థులను తిరువూరు మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి మంగళవారం అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వక్తం చేశారు. శిక్షణ ఇచ్చిన వారిని ఆయన అభినందించారు. ఆదర్శ.కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన వన్ని లావణ్య, బ్యాట్మెంటన్ నందు సెలెక్ట్ అయిన కాశి బోయిన మణికంత, బండారు అభిలాష్ తదితరులకు తమ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి, గ్రామ సర్పంచ్ పంతంగి విజయ లక్ష్మీ, ఎంపీటీసీ వంకిణి సత్యనారాయణ చారి, పెద్దబాబు, వెంకట్రావు, సుబ్బారావు, వైసీపీ నాయకులు పి. రమేష్ పి రాజేష్ హెచ్.ఎం బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన ఇబ్రహీం కుటుంబానికి ప్రభుత్వ పరిహారం అందించాలి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి): హత్యకు గురైన ఇబ్రహీం కుటుంబానికి ప్రభుత్వం పరిహారాన్ని వెంటనే అందించాలని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ ని కోరారు. మంగళవారం పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని కలిసిన నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు.ఇటీవల పట్టణంలో దారుణ హత్యకు గురైన టీడీపీ సానుభూతిపరుడు,ముస్లిం నేత ఇబ్రహీం. ప్రభుత్వం ఇస్తామన్న పరిహారం ఇప్పించాలని మృతుని కుటుంబ సభ్యులు వినతి.నరసరావుపేట టీడీపీ ఇన్-ఛార్జ్ అరవింద బాబుతో పాటు ఎస్పీని కలిసిన ఇబ్రహీం కుటుంబ సభ్యులు ఇబ్రహీం హత్య కేసులో షేక్ కార్పొరేషన్ చైర్మన్ ఖాజావలి మాస్టార్,ఎం.వి ఫుట్వేర్ అధినేత సుభాని ప్రమేయం ఉందన్న కుటుంబ సభ్యులు. ఇబ్రహీం హత్యలో ప్రమేయం ఉన్న మరో ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేస్తామని ఎస్పీ రవిశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చార ని తెలిపారు.నిందితుల నుండి తమకు ప్రాణహాని ఉందని పలనాడు జిల్లా ఎస్పీకి తెలిపిన ఇబ్రహీం కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ నరసరావుపేటలో ఇబ్రహీం హత్య తర్వాత కోరవుగట్టలోకి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పోయే పరిస్థితి లేదని అన్నారు తెలుగుదేశం వారు ఇబ్రహీం కుటుంబాని పరామర్శించడానికి పోతుంటే ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే 25 లక్షల రూపాయలు ఇబ్రహీం కుటుంబానికి అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇబ్రహీం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ట్యాబ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు డిసెంబర్27( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు నియోజకవర్గం చేబ్రోలు మండలం నారాకోడూరు జిల్లా పరిషత్ పాఠశాల లో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య చేతుల మీదగా ట్యాబ్ లు పంపిణీ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడున్నర ఏళ్లలో విద్యారంగానికి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత చదువులు అలవర్చుకోవాలని ముఖ్యమంత్రి 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లు పంపిణీ చేయటం హర్షణీయమన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అవరోదించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ,వైసిపి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి కర్లపూడి కి సన్మానం



పొన్నూరు డిసెంబర్27( ప్రజా పాలన ప్రతినిధి) :పొన్నూరు మండల జడ్పిటిసి సభ్యుడు కర్లపూడి రమేష్ కు మంగళవారం దొప్పలపూడి, మాచవరం గ్రామాలలోని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మంగళ వారం 8వ తరగతి విద్యార్థు లకు టాబ్‌ల పంపిణీ కార్యక్రమం అనంతరం రమేష్ ను సన్మానించారు. పాఠశాలల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నందుకు జడ్పిటిసి సభ్యుడు కర్లపూడి రమేష్ ను సన్మానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు. తనను సన్మానించిన ఉపాధ్యాయులకు జడ్పిటిసి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలల్లో యన్‌ఎపి కార్యక్రమం



పొన్నూరు డిసెంబర్27( ప్రజాపాలన ప్రతినిధి ) :ప్రాథమిక విద్య నుంచే విద్యార్థులకు వివిధ పద్ధతుల ద్వారా సరళమైన భాషలో విద్యా బోధన అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ 2020 కార్యక్రమంలో భాగంగా పొన్నూరు మండల పరిధి చింతలపూడి ఎంపీపీఎస్ స్పెషల్ పాఠశాలలో మంగళవారం విద్యా అమృత మహొూత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి హనుమంత ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు కాన్సెప్ట్ ఆఫ్ జీరో పై అవగాహన కల్పించి వారి చేత జిరో కాన్సెప్ట్ పాఠాన్ని చెప్పించారు. అనంతరం ఉపాధ్యాయుడు హనుమత ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో అన్ని పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించి ఎంపిక చేసిన మూడు పాఠశాలలను జిల్లా జిల్లాస్థాయిలో ప్రదర్శిస్తారని తెలిపారు.

## 31వ వార్డులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి



నరసాపురం, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) : వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల నిరసన వ్యక్తంచేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో 53, 54 వ బూత్ పరిధిలోని 31 వ వార్డులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పాల్గొని వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా సమస్యలపై ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వంతో పోరాడుతుందని వారికి భరోసానిచ్చారు. గత మూడున్నర ఏళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి అప్పులు, దౌర్జన్యాలు, దోపిడీలు, భూ కబ్జాలు, అధిక పన్నులు, ధరలలో ప్రధాన స్థానంలో ఉందని విమర్శిస్తూ ఇదేంకర్మ మన రాష్ట్రానికని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 31 వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, బూత్ కన్వీనర్లు కలిగినీడి కుమార్, గునిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, గుడాల నాని, గుడాల సునీత, షానవాజ్ ఖాన్, ఎండి మౌలాలి ఖాన్, గల్లా బాబ్జి, నాగేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో 115మందికి ఫెన్షన్స్ ఫెడింగ్: యంపిడిఓ గుప్తా

దుర్గి ప్రజాపాలన ప్రతి నిధి.ప్రభుత్వ సంక్షేమ పథ కాలు పార్టీ లకు అతీ తంగా అర్హులైన ప్రతిఒ క్కరికి అందించాలనే ధ్యేయంగా ప్రభుత్వం కృతనిశ్చయంతో వుం దని యంపిడిఓ గుప్తా బుధవారం ఒకప్రకట నలో తెలిపారు.దుర్గి మండలం లో మొత్తం 6,237 ఫెన్షన్స్ వుండగా వాటిలో ఈనె లలో 116మందిఫె న్ష న్స్ ఫెడింగ్ లో వున్న ట్లు యంపిడిఓ గుప్తా తెలిపారు.ఇందులో ఒకటి డెత్ క్రింద చేరిం దన్నారు. ఇవి.ఇన్ క మ్ టాక్సీ. ఫోర్ విల్లర్స్ వాహనాలు,300యూ నిట్లు పైగా విద్యుత్ వా డకం .10ఎకరాలు మెట్ట భూమి కలిగి వున్న జాబితా లోవీరి పేర్లు వున్న ట్లుఆయన తెలిపారు ప్రభుత్వ ని బంధనల ప్రకారం గు ర్తించినట్లుతెలిపారు. వీటిలో పొరపాటు పడి ప్రభుత్వ నిబంధనలకు అనుకూలంగా వుంటే సంబందిత కార్యాల యంలో అర్హత పత్రా ల ను చూపించి సరి చేసు కోవాలని సూచించారు .దుర్గి1సచివాలయంలో 16,దుర్గి2సచివాలయంలో4,అడిగొప్పుల1సచివాలయంలో 24 అడిగొప్పుల2సచివాలయంలో5, ఓబులేశు ని పల్లె సచివాలయంలో 24,ధర్మవరం సచివాల యంలో 7,ఆత్మకూరు సచివాలయంలో 2,పో లేపల్లి సచివాలయం లో 10, కోలగుట్ల స చివాలయంలో 6,ము టుకూరు 1 సచివాల యంలో 10, ఇందులో ఒకటి డెత్ క్రింద నమో దు అయ్యింది. ముటు కూరు 2సచివాలయం లో 8, మొత్తం 115 మంది కి ఫెడింగ్ లిస్టు లో వున్నా యన్నారు.

## పెంటపల్లిలో ఎస్సీ స్మశానవాటికకు మార్గం లేక అవస్థలు



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 27: జీవితాంతం ఇబ్బందులు పడినప్పటికి, చివరికి కాటికి మోసేటప్పుడు కూడా తమకి ఇబ్బందులు తప్పడం లేదని, పెంటవల్లి గ్రామంలో ఎస్సీ కులస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే, తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప యర్రంపాలెం శివారు పెంటపల్లి గ్రామములో అంత్య క్రియలు నిర్వహిం చడానికి గ్రామ శివారులో కైలాసభూమి ఏర్పాటు చేశారు.కానీ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడానికి కైలాస భూమికి తరలించడానికి సరైన మార్గం లేక గ్రామస్తులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి స్మశాన వాటికలను అభివృద్ధి చేసి, అంత్యక్రియల సమయాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం వల్ల ఇబ్బందులు పడుతున్న మా విషయాన్ని గుర్తించి సంబంధిత అధికారులు దృష్టిసరించలాని కోరుకుంటూ.. ఎన్నోసార్లు అధికారులకు విన్నపించుకున్నప్పటికీ, మండలంలో అధికారులకు మాత్రం స్పందించకపోవడం, బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారంటూ ఎస్సీ కులస్తులు మండిపడుతున్నారు. మంగళవారం గ్రామంలో ఒక మహిళ మృతి చెందడంతో, నానా అవస్థలు ఎదుర్కొని, కైలాస భూమి ప్రాంతానికి బయలుదేరారు.కానీ కొద్ది దూరం వెళ్లేసరికి, మార్గం లేకపోవడంతో పొలాల మధ్యలోనే శవాపేటికను మోసుకొని వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.దీనివల్ల తాము తరచూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఉన్నతాధికారులు దీనిపై స్పందించి,తమ గ్రామంలో కైలాస భూమి ప్రాంతానికి వెళ్లే మార్గాన్ని మరియు అన్యక్రాంతమవుతున్న కైలాస భూమిని సర్వే ద్వారా నిద్ధారణ చేసి రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి: వైద్య శాఖ మంత్రి రజిని



పల్నాడు జిల్లా. నరసరావుపేట. డిసెంబర్ 27 ( ప్రజా పాలన ప్రతినిధి.): రాష్ట్ర ప్రభుత్వం ఏ అర్హులైన వారికి నష్టం జరగకుండా సంక్షేమ పథకాలు అందాలని కృతనిచ్చేయంతో నవరత్నాలు- ద్వై వార్షిక నగదు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి విడుదల రజిని పేర్కొన్నారు. మంగళవారం చిలకలూరిపేట నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో ద్వై వార్షిక నగదు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా ద్వై వార్షిక నగదు లెగద్దు పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం మంత్రి విడదల రజిని మాట్లాడుతూ, జగనన్న అమ్మఒడి, వైయస్సార్ కాపు నేస్తం, వైయస్సార్ నేతన్న నేస్తం, వైయస్సార్ వాహన మిత్ర, వైయస్సార్ చేయూత, ఈ బీసీ నేస్తం, జగనన్న చేదోడు, వైయస్సార్ మత్స్యకార భరోసా, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన వంటి పథకాలకు సంబంధించి 5640 మందికి నేడు 9 కోట్ల ఒక లక్ష 70,700 నేరుగా టిబిటి విధానాల్లో వారి వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలలో 98% నెరవేర్చమన్నారు. వాలంటీర్ సచివాలయ వ్యవస్థ సేవలు అభినందనీయమన్నారు. సదరు వ్యవస్థల ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయి అన్నారు. ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా, కుల మత వర్గ వైషమ్యాలు లేకుండా దళారులు ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రతి ఒక్క కుటుంబంలో ఆర్థిక భరోసాని కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. గతంలో జన్మభూమి కమిటీలకు కమిటీలకు తృణము, ఫణము చెల్లించడం కాళ్లు అరిగేలా తిరిగిన ఫలితం ఉండేది కాదు అన్నారు. ఒక్క చిలకలూరిపేట మున్సిపల్ పరిధిలోనే 400 మందికి నూతనంగా పింఛన్లు మంజూ రు అయ్యాయి అన్నారు. అందరికీ జనవరి నుంచి పెంచిన పింఛన్లు రూపాయి 2,750 అందుతాయి అన్నారు. పింఛన్లు తీసివేస్తున్నారని అపోహాలను నమ్మవద్దని ఈ సందర్భంగా ఆమె కోరారు. కలెక్టర్ శ్రీ శివ శంకర్ లో తేటి మాట్లాడుతూ గతంలో ఏదైనా సాంకేతిక సమస్యల వలన పింఛన్లు మంజూరు కాని వారికి అర్హత మేరకు నేడు మంజూరు చేయడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లాకు సంబంధించి 5640 మందికి గాను తొమ్మిది కోట్ల పైన నేడు జమ చేయడం జరిగిందన్నారు. అర్హత ఉండి ఏదైనా సంక్షేమ పథకం ఆగిపోయిన వారిని గుర్తించి లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సామాజిక పెన్షన్లను ప్రతి ఆరు నెలలకు ఒకసారి సోషల్ ఆడిటింగ్ చేసి అర్హత ఉన్నవారికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధన మేరకు వెయ్యి చదరపు గజాల స్థలం ఉన్న వారిని, మరియు 300 వాట్ల విద్యుత్ వినియోగం చేసుకునే వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో నిబంధన మేరకు పరిశీలన అనంతరం అనర్హులను గుర్తించడం మాత్రమే జరుగుతుందని తదుపరి వారి వారి ఆమోదం మేరకు విచారణ జరిపి పై అధికారులకు నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు. పింఛన్లను తీసివేస్తున్నారు అనే అపోహ చెందవద్దు అన్నారు. ఏప్రిల్ -22 తర్వాత నూతన జిల్లా ఏర్పాటు నుండి ఇప్పటివరకు సుమారుగా ఎనిమిది వందల యాభై కోట్ల రూపాయలు జిల్లాకు మంజూరు అయ్యాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వచ్చిన మార్పులను గుర్తించాలన్నారు. పారదర్శకంగా, కరప్షన్ లేకుండా నిధులను వారి వారి బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం జిల్లాకు సంబంధించి 5640 మందికి 9 కోట్ల రూపాయల పైచిలుకు చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 2021 ఖరీఫ్ సీజన్ కి సంబంధించి డాక్టర్ వైయస్సార్ క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ క్రింద 476 రైతులకి కోటి 25 లక్షల భారీ చెక్కు అందజేశారు. అదేవిధంగా గ్రామీణ అభివృద్ధి సంస్థ తరపున వైఎస్ఆర్ పెన్షన్ కానుక, మరియు 1639 గ్రూపులకు సంబంధించి భారీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శేషిరెడ్డి, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ గోవిందరావు, గ్రామ వార్డు సచివాలయం అధికారి మహాలక్ష్మి, డిఆర్డిఏ పిడి బాలు నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఇంగిలాలు మురళి, చిలకలూరిపేట మండల రెవెన్యూ అధికారి సుజాత చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రఫాని, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్ధుల బంగారు భవిష్యత్తే ప్రభుత్వ లక్ష్యం



అవనిగడ్డ :విద్యార్థుల బంగారు బాట వేస్తున్నది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డేనని సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గంలోని మోపి దేవి, కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వద్ద ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాప్ లను స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికతో కలిసి విద్యార్థులకు అందజేశారు...ఈ సందర్భంగా కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు విద్యార్థిని ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి రూపకల్పన చేసిన ఏకైక వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు...దేశ విదేశాలలోనూ రాణించాలంటే ఇంగ్లీష్ బోధన తప్పనిసరని తెలుసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు అడుగులు వేస్తున్నారని అన్నారు ....కానీ కొన్ని ప్రతిపక్ష పార్టీ నాయకులు విద్యను కూడా రాజకీయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సబబు కాదని సింహాద్రి రమేష్ బాబు హితవు పలికారు... ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వివిధ రాజకీయ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్ది అంతిరాజు కుటుంబానికి వైఎస్ఆర్ బీమా అందజేస్తున్న కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైని



అవనిగడ్డ కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని 8వ వార్డులో ఆదివారం మృతి చెందిన పెద్ది అంతిరాజు కుటుంబానికి కోడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైని 10 వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ వైయస్సార్ బీమా నిరుపేదలకు ఆసరాగా ఉందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారుల కుటుంబాలకు వెలుగు నింపేలా ఉందని అన్నారు.పెద్ది అంతి రాజు కు వైఎస్ఆర్ బీమా లక్ష రూపాయలు శాంక్షన్ కాగా మట్టి ఖర్చుల నిమిత్తం ప్రస్తుతానికి 10 వేలు తక్షణ సహాయంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు పిఎసిఎస్ చైర్ పర్సన్ పరిసే మాధవరావు, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్, పెద్ది మస్తాన్, గుడపల్లి వీరబాబు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



అవనిగడ్డ నియోజకవర్గం.. మోపిదేవి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లోని 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ, (మరియు) జిల్లా పరిషత్ నిధులతో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అంద చేయు కార్యక్రమానికి స్థానిక అవనిగడ్డ శాసనసభ్యులు శ్రీ సింహాద్రి రమేష్ , మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి , జిల్లా పరిషత్ చైర్మన్ఉప్పాల హారిక రాము, మండల పరిషత్ అధ్యక్షులు,సర్పంచ్ లతో పాల్గొనటం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొనటం జరిగింది..

## కృష్ణునిపాలెం స్కూల్ లో టాబ్ ల పంపిణీ



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 27 తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెం ఎంపీపీయూపీ స్కూల్ నందు 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న టాబ్ ల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు ఖరీదైన టాబ్ లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని కొనియాడారు.విద్యార్థుల పట్ల వారి భవిష్యత్తును తీర్చిదిద్ది పోటీ ప్రపంచంతో పాటు దీటుగా నిలబడాలని ఖరీదైన బైజుస్ కంటెంట్ ను విద్యార్థులకు అందించడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అని,టాబ్ ల వినియోగంతో విద్యార్థులు పక్కదోవ పట్టే ప్రమాదం గుర్తించి కేవలం విద్యార్థులకు అవసరమైన కంటెంట్,పరిమిత సంఖ్యలో అప్ లు మాత్రమే వినియోగంలోకి తీసుకురావడం చాలా గొప్ప నిర్ణయం అని మాట్లాడారు.కార్యక్రమంలో పీఎంసీ చైర్మన్ బోలగొండ రాజారెడ్డి, ఉప సర్పంచి కిషోర్ కుమార్ హలోనెన్, మండిగ గంగయ్య, ఈహెచ్ హెచ్ హెల్పింగ్ హ్యాండ్ హాస్టల్ వార్డెన్ సుహాసిని హలోనెన్,వైసీపీ నాయకులు ఇజ్జిన కిరణ్ కుమార్,అంబటి బాపిరాజు,బాతు బాపిరాజు,సేరు శివ,రౌతు సాయి,అంబటి ప్రసాద్ వార్డు మెంబర్లు సత్తిబాబు,పోసిబాబు,మండిగ సత్యనారాయణ మూర్తి ఇంకా వాసు,నేతల నీలయ్య,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే కొడాలి నానిను కలిసిన కమిషనర్ సంపత్ కుమార్



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 27: పట్టణ పరిధిలో పంపిణీ అవుతున్న పెన్షన్ల నివేదికలను ఎమ్మెల్యేనానీకు తెలియచేశారు. గుడివాడ పట్టణంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని, ఒక్క అర్హుడు కూడా పెన్షన్ అందక ఇబ్బందులు పడకూడదని ఎమ్మెల్యే కొడాలి నాని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.ఒక్క అర్హుడుని కూడా పెన్షన్ జాబితా నుండి తొలగించవద్దని ఎమ్మెల్యే నాని స్పష్టం చేశారు.

## యూటీఫ్ నూతన సంవత్సర క్యాలెండరు మరియు డైరీ ఆవిష్కరణ




దాచేపల్లి ప్రజాపాలన న్యూస్: దాచేపల్లి నగరపంచాయతీ పరిధిలోని నారాయణపురంలో ఉన్న యూటీఫ్ కార్యాలయంలో యూటీఫ్ నూతన సంవత్సర క్యాలెండర్,మరియుడైరీ లు దాచేపల్లి మండల యూటీఫ్ నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి నాగేశ్వరరావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఆనంద్ కుమార్,సత్యానందరావు, యేషయ్య, మస్తాన్ వలి ,స్వాములు, పప్పుల రాజా ,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బాలయ్య ఆ విషయంలో వెనకబడిపోతున్నాడా?




2023 సంక్రాంతి రేసు రసవత్తరంగా సాగబోతోంది. ఈ రేసులో సీనియర్ స్టార్ లు చిరంజీవి బాలకృష్ణ సై అంటే సై అంటూ పోటీకి దిగబోతున్నారు. ఇప్పటికే ఇద్దరు వార్ డిక్లేర్ చేసేశారుకూడా. ఈ రెండుఏ సినిమాలతో పాటు తమిళ డబ్బింగ్ మూవీస్ రెండు మరో యంగ్ హీరో సినిమా బరిలోకి దిగుతున్నా ఇప్పటి వరకైతే చిరు బాలయ్యలదే సందడి కనిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి 'వాల్తేరు వీరయ్య' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇక బాలయ్య 'వీర సింహారెడ్డి' అంటూ మాస్ మసాలా బొమ్మతో ఎంటరవుతున్నాడు. ఈ రెండు భారీ చిత్రాలని మైత్రీ మూవీ మేకర్స్ వారే నిర్మిస్తున్నారు. రెండింటిలోనూ హీరోయిన్ ఒక్కరే.. శృతిహాసన్ ఈ సీనియర్ స్టార్స్ కి జోడీగా సంక్రాంతి బరిలో దిగుతోంది. ఇలా ఒక హీరోయిన్ ఇద్దరు సీనియర్ స్టార్లతో నటించిన సినిమాలు పోటా పోటీగా పోటీపడుతుండటం ఇదే తొలిసారి. అంతే కాకుండా దాదాపు ఎనిమిదేళ్ల విరామం తరువాత చిరు బాలయ్య సంక్రాతి సమరానికి సై అంటే సై అంటూ కాలుదువ్వుతుండటంతో రెండు సినిమాలపై భారీ అంచనాలు మొదలయ్యాయి. దీంతో ఈ రెండు సినిమాలకు సంబంధించిన ప్రమోషన్స్ ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ పోటా పోటీగా నిర్వహిస్తోంది. పోస్టర్ లిరికల్ వీడియో.. స్పెషల్ పార్టీ సాంగ్.. దాబా సాంగ్ ..ఇలా పోటా పోటీగా రెండు సినిమాల ప్రమోసన్స్ ని మైత్రీ సంస్థ హోరెత్తిస్తోంది. అయితే వీటికి సంబంధించిన డిజిటల్ మీడియా ప్రచారంలో మాత్రం చిరు 'వాల్తేరు వీరయ్య' పై చేయి సాధిస్తోంది. బాలయ్య 'వీరి సింహారెడ్డి' మాత్రం ఆ స్థాయిలో నెట్టింట రచ్చ చేయలేకపోతోంది. కారణం వారికున్న టీమ్ అని తెలుస్తోంది.

## ధమాకా టీమ్ అతనికి అన్యాయం చేసిందా?



మాస్ మహారాజా రవితేజ నటించిన మాసీవ్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'ధమాకా'. త్రినాధరావు నక్కిన తెరకెక్కించాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వప్రసాద్ నిర్మించిన ఈ మూవీలో మాస్ రాజాకు జోడీగా శ్రీలీల నటించింది. భారీ అంచనాల మధ్య ఈ శుక్రవారం విడుదలైన ఈ మూవీ ఊహించిని విధంగా భారీ స్థాయిలో ఓపెనింగ్స్ ని రాబట్టింది. ఈ మధ్య కాలంలో రవితేజ నటించిన చిత్రాలకు పూర్తి భిన్నంగా భారీ వసూళ్లని రాబట్టి ట్రేడ్ వర్గాలని విస్మయానికి గురిచేస్తోంది. ఫస్ట్ డే కొంత వరకు డివైడ్ టాక్ ని సొంతం చేసుకున్న ఈ మూవీ వసూళ్ల పరంగా మాత్రం ఆశ్చర్యపరిచింది. మూడవ రోజు అనూహ్యంగా వసూళ్లు మరింతగా పెరగడంతో ఉభయ తెలుగురాష్ట్రాలతో పాటలు ఓవర్సీస్ లోనూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ ల దుమ్ము దులుపుతోంది. ఇదిలా వుంటే ఈ మూవీ టీమ్ ఒకరికి అన్యాయం చేసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. సినిమాలో 'పల్సర్ బైక్' అనే పాటని ఓ రేంజ్ లో వాడేశారు. ఇదొక నప్రైవేట్ సాంగ్.. అయితే సందర్భాను సారంగా ఈ పాటని సినిమాలో రవితేజ 'గాజువాక కండర్టర్ పాటేయండ్రోయ్ .. ' అని ఈ పాట వేయించుకున్నారు. సినిమాలో ఈ పాట ఆడియన్ని ఓ రేంజ్ లో ఊపు ఊపేసింది. ఇప్పటికే ఈ పాటని 'శ్రీదేవి డ్రామా సెంటర్' కామెడీ షోలో గాజువాక కండక్టర్ ఝూన్సీ ప్రదర్శించింది. అయితే ఈ పాట తనది కాదు. రమణ అనే కుర్రాడిది. సినిమాలో మాత్రం గాజువాక కండక్టర్ పాట అంటూ ప్రమోట్ చేశారు. అది ఈ పాట సృష్టికర్త రమణకు ఇబ్బంది కలిగిస్తోందట.

## సుక్కుతో ప్రభాస్.. అంతా తూచ్ అంటున్నారే!



ABHISHEK AGARWAL
ARTS

From the past few weeks, the name of Abhishek Agarwal Arts has been associated with multiple high-profile projects. The reports of the same were on media as well as shared by fans on social media.

We would like to clarify that these are baseless rumors, and there is no fact in it whatsoever. Any news or updates regarding such prestigious projects would be given by us to the media, and the same would be published on our official handles.

We, as a production house, have grown leaps and bounds this year, and we are ever thankful to the media and audience for all the love you have given us.

We are also glad that we have a pipeline of exciting projects and will soon be giving updates on all of them in due course of time.

We would once again like to clarify that the projects being talked about in the news are just rumors.

Thank you, and we wish all of you a very Happy New Year in advance.

- Abhishek Agarwal Arts

'బాహుబలి'తో పాన్ ఇండియా స్టార్ ల జాబితాలో చేరిపోయినా ప్రభాస్.. 'పుష్ప'తో అదే స్థాయిలో పాన్ ఇండియా డైరెక్టర్ అనిపించుకుంటున్న సుకుమార్ కలిస్తే ఎలా వుంటుంది?.. బాక్సాఫీస్ దద్దరిల్లిపోతుంది. ఇదే ఆలోచనతో వీరిద్దరి కాంబినేషన్ లో ఓ భారీ పాన్ ఇండియా మూవీ త్వరలో సెట్స్ పైకి రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా వరుస కథనాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ప్రభాస్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ తో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని ఈ ప్రాజెక్ట్ ని 2024లో సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారని ఓ వార్త తాజాగా బయటికొచ్చి వైరల్ గా మారింది. అంతే కాకుండా రీసెంట్ గా సుకుమార్ ఓ ఎక్స్ లెంట్ ఐడియాని ప్రభాస్ కు వినిపించాడని స్టోరీలైన్ అద్భుతంగా వుండటంతో ప్రభాస్ .. సుక్కుతో ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడని వార్తలొచ్చాయి. ఇక ఈ మూవీని రీసెంట్ గా ది కశ్మీర్ ఫైల్స్ కార్తికేయ 2 వంటి క్రేజీ ప్రాజెక్ట్ లని నిర్మించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అధినేత అభిషేక్ అగర్వాల్ ఈ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్ ని నిర్మించనున్నారని 'ది కశ్మీర్ ఫైల్స్' డైరెక్టర్ వివేక్ అగ్నిహోత్రి ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కు సహ నిర్మాతగా వ్యవహరించే అవకాశం వుందని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపించింది. ఇక ఈ ప్రాజెక్ట్ కోసమే రీసెంట్ గా అభిషేక్ అగర్వాల్ వివేక్ అగ్నిహోత్రి.. సుకుమార్ తో కలిసి కొన్ని ఫొటోలని మీడియాకు షేర్ చేశారనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఏదైనా వుంటే తామే స్వయంగా ప్రకటిస్తామని తమ సంస్థపై వస్తున్న వార్తల్లో నిజం లేదని ప్రకటించారు. గత కొన్ని వారాలుగా అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ భారీ ప్రాజెక్ట్ లలో భాగస్వామ్యం కాబోతోందంటూ వరుస కథనాలు మీడియాతో పాటు సోషల్ మీడియాలోనూ వినిపిస్తున్నాయి. ఈ వార్తలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాం. ఇవి నిరాధారమైన వార్తలు మాత్రమే. ఇందులో ఎలాంటి నిజం లేదు. మా సంస్థ నుంచి ఏదైనా ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ని చేస్తే ఖచ్చితంగా మేమే అవిషయాన్ని మీడియాకు అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా తెలియజేస్తాం. ప్రస్తుతం మేము కొన్ని భారీ ప్రాజెక్టలలో నిమగ్నమై వున్నాము. అందుకు సంబంధించిన అప్ డేట్ లని త్వరలో తెలియజేస్తాం అంటూ వివరణ ఇస్తూనే సుక్కు ప్రభాస్ ప్రాజెక్ట్ అంతా తూచ్ అనేశారు.

## కొత్త ఏడాది రకుల్ ప్రీత్ సింగ్ పెళ్లి కబురు!



రకుల్ ప్రీత్ సింగ్- జాకీ భగ్నానీ కొన్నాళ్లగా ప్రేమ ఆస్వాదనలో మునిగితేలుతోన్న సంగతి తెలిసిందే. విదేశీ వెకేషన్స్ మొదలుకుని సెలబ్రిటీల పెళ్లిళ్ల వరకూ దొరికిన ఏ వేదికని విడిచిపెట్టడం లేదు. అన్నింటిని రౌండప్ చేసి చుట్టేస్తున్నారు. ఇంకా ఖాళీ సమయం దొరికితే పార్టీలు.. పబ్ లు.. మాల్దీవుల టూర్లు అంటూ చిలౌట్ అవుతున్నారు. రకుల్ ప్రేమలో పడటంకూడా ఇదే తొలిసారి. దీంతో వీలైనంత సమయాన్ని ప్రియుడితో ఆస్వాదనకే కేటాయిస్తోంది. ఓ వైపు సినిమా లతో బిజీగా ఉన్నా.. దొరికిన ఏ క్షణాన్ని వదిలిపెట్టడం లేదు. ఉన్నది ఒక్కటే జీవితం.. అది ఎంజాయ్ చేయడానికే అన్నంతగా చిలౌట్ మూవ్ మెంట్స్ లోకి వెళ్లిపోతున్నారు. ఇటీవలే తమ బాండింగ్ గురించి అధికారికం చేసేసారు. ఇటీవలే ప్రియుడు సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు సైతం జరుపుకుని తమ మధ్య బంధం ఎంతగా పెనవేసుకుపోయిందో చెప్పకనే చెప్పారు. క్రిస్మస్ సంరద్భంగా జాకీని ఉద్దేశించి శాంటా ఇచ్చిన గిఫ్ట్ గా చెప్పుకొచ్చింది. ఈనేపథ్యంలో జంట కొత్త ఏడాది త్వరలో పెళ్లి పీటలెక్కడానికి రెడీ అవుతున్నట్లు మీడియా లో కథనాలు గుప్పుమంటున్నాయి. ఇవన్నీ పెళ్లికి ముందొస్తుత సంకేతాలు అంటూ ప్రచారం సాగుతోంది. ఏడాది ఆరంభంలోనే జంట వివాహ బంధంతో ఒకటి కానున్నారని...విషయం ఇరు కుఉటం సభ్యులకు తెలియడం సహా ముహుర్తాలకు మంచి రోజులు ఎప్పుడని వివరాలు సేకరిస్తున్నట్లు బాలీవుడ్ లో మీడియాలో కథనాలొస్తున్నాయి. ఏది ఏమైనా వచ్చే ఏడాది రకుల్ పెళ్లి కబురు చెప్పడం ఖాయంగానే కనిపిస్తుంది. ఇక రకుల్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. జెట్ స్పీడ్ తో బాలీవుడ్ లో సినిమాలు చేస్తుంది. అంతే వేగంగానూ అవి రిలీజ్ కి వస్తున్నాయి. కానీ బాక్సాఫీస్ వద్ద సౌండింగ్ మాత్రం వినిపించలేదు. ఈ ఏడాది అమ్మడు నటించిన కొన్ని సినిమాలు రిలీజ్ అయ్యాయి కానీ సక్సెస్ అవ్వలేదు. మరి న్యూ ఇయర్ లోనైనా విజయ బావుటా ఎగర వేస్తుందేమో చూడాలి. అలాగే బ్యూటీ విశ్వనటుడు కమల్ హాసన్ సరసన 'భారతీయుడు-2' లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.

## 2022 బెస్ట్ ఎలివేషన్ సీన్ ఇదే..!




2022 కి ఎండ్ కార్డ్ పడబోతుంది.. 2023 కి గ్రాండ్ వెల్కం చెప్పబోతున్నారు. 2022 లో వచ్చిన సినిమాల్లో తమకు నచ్చిన విభాగాల్లో ది బెస్ట్ అనిపించుకున్న వాటి గురించి సోషల్ మీడియాలో డిస్కషన్స్ చేస్తున్నారు. బెస్ట్ సాంగ్.. బెస్ట్ మూవీ.. బెస్ట్ హీరో ఇలా అన్నిటి గురించి సోషల్ మీడియా హంగామా చేస్తుండగా బెస్ట్ ఎలివేషన్ సీన్ గురించి కూడా చర్చల్లోకి వచ్చింది. ఇంతకీ 2022 బెస్ట్ ఎలివేషన్ సీన్ ఏది అంటే అందరు ఆర్.ఆర్.ఆర్ సినిమాలో ఎన్.టి.ఆర్ ఇంటర్వెల్ సీన్ కే ఓటు వేశారు. మామూలుగానే రాజమౌళి తన సినిమాల్లో హీరోలకు ది బెస్ట్ ఎలివేషన్ ఇస్తాడు. రాజమౌళి ఇచ్చే ఎలివేషన్ ముందు మరే డైరెక్టర్ ఎలివేషన్ పనికిరాదనే చెప్పాలి. అయితే ఆల్రెడీ ఆర్.ఆర్.ఆర్ లో చరణ్ కి ఒక బెస్ట్ ఎలివేషన్.. తారక్ కి బెస్ట్ ఎలివేషన్ ఇచ్చాడు. కానీ వీటిని మించి ఇంటర్వెల్ లో ఎన్.టి.ఆర్ జంతువులతో ట్రక్కు నుంచి దూకే సీన్ అందరికి నచ్చేసింది. ఆ సీన్ గురించి మన వాళ్లే కాదు నార్త్ సైడ్ ఆడియన్స్ సెలబ్రిటీస్ కూడా ప్రత్యేక చర్చ జరిపారు. ఇక ఇప్పుడు అదే 2022 ది బెస్ట్ ఎలివేషన్ సీన్ గా నెట్టింట గెలిచింది. నెటిజన్లు ఎక్కువగా ఆ సీన్ నే బెస్ట్ ఎలివేషన్ సీన్ గా ఓటు వేశారు. అంతేకాదు ఆ సీన్ ని సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఆర్.ఆర్.ఆర్ సినిమాలో కొమరం భీమ్ పాత్రలో ఎన్.టి.ఆర్ చూపించిన అభినయం మరోసారి అతనిలోని నటుడిని ఆవిష్కరించింది. ఇక సినిమాలో సీతారామరాజుగా చరణ్ కూడా తన అద్భుతమైన నటనతో మెప్పించారు. ట్రిపుల్ ఆర్ సినిమాకు చరణ్ ఎన్.టి.ఆర్ ఇద్దరు మెయిన్ పిల్లర్స్ గా నిలిచారు. ఇక కీరవాణి మ్యూజిక్ మరో హైలెట్ గా నిలిచింది. ఇవన్ని కలిసి ఆర్.ఆర్.ఆర్ ని ఆ స్థాయిలో నిలబెట్టాయి. ఆర్.ఆర్.ఆర్ సినిమా ఎన్.టి.ఆర్ రామ్ చరణ్ లకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చేలా చేసింది. సినిమా ఇప్పటికే ఎన్నో అవార్డులు రివార్డులు అందుకోగా రాబోయే రోజుల్లో మరెన్నో అవార్డ్ లను అందుకుంటుందని అంటున్నారు.

## సుకుమార్ లెక్క...పదేళ్లు పక్కాగానా?



'పుష్ప' సక్సెస్ తో సుకుమార్ పాన్ ఇండియా లో ఫేమస్ అయిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ అవకాశాలు వస్తున్నాయి. కానీ అక్కడికి వెళ్లి సినిమాలు చేసే ఆసక్తి ఆయనకు లేదు. వాళ్లనే ఇక్కడికి రప్పిద్దాం...మన సత్తా ఏంటో ఇక్కడుంటే చాటుదామని ముందుకెళ్తున్నారు. కాబట్టి లెక్కలు మాష్టారు ఇక్కడే ఉండి సినిమాలు చేస్తారు తప్ప! మరో పరిశ్రమకెళ్లి సినిమా చేయడం అన్నది జరిగేది కాదు. మరి సుకుమార్ ముందున్న ప్లానింగ్ ఏంటి? అంటే ఆసక్తికర సంగతులే తెలుస్తున్నాయి. అతని వద్ద పదేళ్ల ప్రణాళిక పక్కాగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం 'పుష్ప-2' షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఇది పూర్తి చేసి రిలీజ్ చేయడానికి ఏడాదిన్నర సమయం పట్టే అవకాశం ఉంది. అంతర్జాతీయ ప్రాజెక్ట్ గా మలచడంతో మరింత సమయం తీసుకున్నా ఆశ్చర్య పోనవసరం లేదు. స్క్రిప్ట్ కోసమే కొన్ని నెలలు వెచ్చించారు. కాబట్టి మేకింగ్ పరంగా అంతకంతకు ఆలస్యమయ్యే అవకాశం ఉందని బొగట్టా. ఈ సినిమా పూర్తి చేసిన వెంటనే డార్లింగ్ ప్రభాస్ తో ఓ చిత్రం చేయనున్నాడుట. ఈ ప్రాజెక్ట్ కోసం ఏకంగా రెండేళ్లు సమయం కేటాయిస్తారని సమాచారం. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో మరో సినిమా చేయడానికి లెక్కలు మాష్టారు ఉవ్విళ్లూరుతున్నారు. సుక్కు ఆఫర్ ని చరణ్ ని కాదనే ఛాన్స్ లేదు. కాబట్టి వాళ్లిద్దరు ఎప్పుడు సెట్స్ కి వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదు. 'రంగస్థలం' ని మించిన గొప్ప చిత్రమే ప్లాన్ చేస్తారు తప్ప! అంతకు తగ్గే అవకాశం లేదు. అలాగే 'పుష్ప-3' కూడా ఉంటుందని ఇప్పటికే మీడియా కథనాలు వెడెక్కిస్తున్నాయి. 'పుష్ప-2' సక్సెస్ అయితే దీన్ని ఓ ఫ్రాంచైజీగా ప్రేక్షకుల ముదుకు తీసుకొచ్చే అవకాశం ఉందని సమాచారం. బాలీవుడ్ 'ధూమ్' సిరీస్ తరహాలో పుష్ప సిరీస్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వినిపిస్తుంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com